Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 43 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,ఆదివారం 09-2-2025 పేజీలు : 12 వెల : 2/-

- కేటీఆర్ నుండి అలాంటి ప్రకటన ఆశ్చర్యాన్ని కలిగించిందన్న మంత్రి
- మీ మోదీ అంకుల్ గెలుపులో మీ సోదరి కీలక పాత్ర పోషించిందని ఎద్దేవా
- నెక్స్ట్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌కు చురక

## ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో... కేటీఆర్‌కు మంత్రి కొండా సురేఖ కౌంటర్



**హైదరాబాద్ :** మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించిన మీ సోదరి కవితను అభినందించాలని మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో బీజేపీ గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీయేనని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. కేటీఆర్ నుండి ఇలాంటి ప్రకటన తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 2019, 2024 లోక్ సభ ఎన్నికలలో కరీంనగర్ నుండి బీజేపీ గెలిచిందన్నారు. అలాగే మీ సోదరి కవిత నిజామాబాద్ లోక్ సభ స్థానం నుండి

మిగతా 2లో

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్ పడిందా?





**హైదరాబాద్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కొత్తరేషన్ కార్డులతోపాటు.. ప్రస్తుతం రేషన్ కార్డుల కలిగి.. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త రేషన్

మిగతా 2లో

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి

**ఢిల్లీ :** బీజేపీ 48 స్థానాలతో చారిత్రక విజయం సాధించగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కౌంటింగ్ ముగిసే సమయానికి బీజేపీ 47 స్థానాలు కైవసం చేసుకోగా, ఓ స్థానంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. ఈసారి కూడా తామే గెలుస్తామని ఆప్ నిబ్బరంగా ఉన్నప్పటికీ, ఓటరు తీర్పు అందుకు భిన్నంగా ఉంది. వరుసగా రెండు పర్యాయాలు ఆప్ ను గెలిపించిన ఢిల్లీ ప్రజలు... ఈసారి బీజేపీకి జై కొట్టారు. ఈ విజయంతో 27 ఏళ్ల తర్వాత బీజేపీ మళ్లీ ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించబోతోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీపై ఢిల్లీ ఓటర్లు ఏమాత్రం కరుణ చూపలేదు. సుదీర్ఘ చరిత్ర ఉన్న హస్తం పార్టీకి ఈ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కూడా రాలేదు. ఇక, బీజేపీ విజయంతో ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు, కార్యకర్తలు పొంగిపోతు న్నారు. ఈ నెల 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా... నేడు (ఫిబ్రవరి 8) ఓట్ల లెక్కింపు చేపట్టారు.




బీజేపీ తిరుగులేని విజయం సాధించిన నేపథ్యంలో... కొత్త సీఎం ఎవరన్నది అత్యంత ఆసక్తికరంగా మారింది. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఓటమి రుచిచూపిన పర్వేశ్ వర్మ తదుపరి సీఎం అంటూ ప్రచారం జరుగుతోంది. న్యూఢిల్లీ నియోజకవర్గం ఫలితం వెలువడిన వెంటనే పర్వేశ్ వర్మను కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. దాంతో, పర్వేశ్ వర్మ తదుపరి సీఎం అంటూ మరింత జోరుగా కథనాలు వచ్చాయి. అయితే, బీజేపీ ఢిల్లీ వ్యవహారాల ఇన్చార్జి బైజయంత్ పాండా మాత్రం... సీఎం ఎవరన్నది బీజేపీ హైకమాండ్ చూసుకుంటు ందని, దీనిపై ఊహాగానాలు వద్దని సూచించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది.. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. 1200 పైచిలుకు ఓట్ల తేడాతో ఆయనపై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ విజయం సాధించారు. మరో ఆప్ టాప్ లీడర్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఓటమి పాలయ్యారు. ఢిల్లీ లేటెస్ట్ ఎన్నికల అప్ డేట్స్ కోసం టీవీ9 వెబ్ సైట్ పేజీని ఫాలో అవ్వండి..ఢిల్లీ ఎన్నికల్లో సంచలనం చోటుచేసుకుంది.. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. న్యూఢిల్లీ స్థానం నుంచి బరిలోకి దిగిన ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై 1200 పైచిలుకు ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు. జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్‌సింగ్ చేతిలో మాజీ డిప్యూటీ సీఎం సిసోదియా ఓటమి పాలయ్యారు. మరో పార్టీ కీలక నేత.. సత్యేందర్ జైన్ సైతం.. షాకుర్ బస్తీ స్థానంలో ఓడిపోయారు. ఓటమివైపు సాగుతోన్న పార్టీకి అగ్ర నేతల పరాజయం మరింత కుదుపుగా చెప్పాలి.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసించినట్లే. మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. మధ్యతరగతి ప్రజల చూపు కాషాయం వైపుగా ఉన్నట్లు ఫలితాలు చెబుతున్నాయి. అయితే బీజేపీ ఏయే అంశాలు కలిసొచ్చాయన్నది కీలకంగా మారింది.కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల మోత మోగించిన కాషాయానికి ప్రజలు జై కొట్టారు. బీజేపీకి ఎన్నికల హామీలు కలిసివచ్చాయి. ఆమ్ఆద్మీ మీద ప్రజల వ్యతిరేకత కూడా కాషాయానికి అనుకూలంగా మారింది. ఈ పరిణామాలతో మూడుసార్లు అధికారంలో ఉన్న ఆమ్ఆద్మీకి ప్రజలు ఉద్వాసన పలికారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ లిక్కర్‌స్కామ్, శీష్‌మహల్ వివాదం, అవినీతి, యమునా కాలుష్యం వివాదం కీలకంగా మారాయి. కేజ్రీవాల్ మానసపుత్రికలైన మొహల్లా హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రజలు మొగ్గు చూపలేదు. అంతేగాక, ఢిల్లీలో ఆమ్ఆద్మీపై బీజేపీ దూకుడుగా ప్రచారం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాల అనైక్యత కూడా బీజేపీకి కలిసివచ్చింది. ఇండియా కూటమి ఓట్ల చీలికతో బీజేపీ లాభపడింది. ఆమ్ఆద్మీకి, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చాయి. కానీ విడివిడిగా పోటీపడటంతో ఆమ్ఆద్మీ ఓడిపోయింది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడిగా పోటీచేయడం వల్ల ఫలితం మారింది. కర్ణుడి చావుకు కారణాలు అనేకం.

మిగతా 2లో

- కేజ్రీవాల్, సిసోడియా ఓటమి
- ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న బీజేపీ
- మట్టికరిచిన అధికార ఆప్
- కనీసం ఉనికిని చాటుకోలేకపోయిన కాంగ్రెస్
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది



## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్

- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న కేటీఆర్
- వికారాబాద్‌లో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా కలిసి పని చేయాలని సూచన
- కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని విమర్శ


**హైదరాబాద్:** రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) అను కూలమైన వాతావరణం ఉందని, ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర రావు తిరిగి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని

మిగతా 2లో




## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి
- ఆప్‌ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న కాషాయ దళం
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు



## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు: సీఎం చంద్రబాబు

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన
- ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి
- ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు

**ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు. కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు

మిగతా 2లో


## కేజ్రీవాల్ నాయకత్వంలోనే మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు నమ్మారు: కిషన్ రెడ్డి



2లో

- కేజ్రీవాల్ అవినీతికి చిరునామాగా మారిపోయారన్న కిషన్ రెడ్డి
- అవినీతికి పాల్పడితే ప్రజలు ఏం చేస్తారో చెప్పేందుకు ఈ ఫలితాలు నిదర్శనమని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీకి గెలవాలనే ఆలోచన ఎప్పుడూ లేదని ఎద్దేవా
- మోదీని, బీజేపీని ఓడించాలనే పనిచేస్తారని ఆగ్రహం

## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా: ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్



2లో

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి

ఢిల్లీలో ఆప్ పరాజయానికి కూడా పలు కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆప్ అగ్రనేతలపై అవినీతి ఆరోపణలు కొంపముంచాయి. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ , సిసోడియా జైలుకెళ్లిన విషయాన్ని బీజేపీ నేతలు ప్రచారంలో పదేపదే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ మూడోసారి సున్నా స్థానాలకే పరిమితమైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసించింది. 27 ఏళ్ల గ్యాప్ తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో అధికార పగ్గాలు కైవసం చేసుకునే దిశగా దూసుకుపోతోంది. హ్యాట్రిక్ విజయంతో ఢిల్లీలో మళ్లీ అధికార పగ్గాలు చేపట్టాలకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలు అడియాశలయ్యాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా సహా పలువురు ఆప్ మంత్రులు, ముఖ్యనేతలు ఓటమిపాలయ్యారు. కాగా ఢిల్లీ సీఎం అతిషి విజయం సాధించడం ఆ పార్టీకి కాస్త ఊరట కలిగించే అంశం. మరి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఇప్పటి వరకు అందిన టాప్ అప్‌డేట్స్ ఇవే..న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆప్ అభ్యర్థి అర్వింద్ కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 1,200కు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. జంగ్‌పురా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన మనీష్ సిసోడియా ఓటమి చవిచూశారు. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ 600 ఓట్ల తేడాతో సిసోడియాపై విజయం సాధించారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి విజయం సాధించారు. మర్లెనా కల్కాజీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3,500 ఓట్ల తేడాతో అతిషి విజయం సాధించారు. ప్రస్తుతం అతిషి ఈ నియోజకవర్గం నుంచే ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఎన్నికల్లో చాలా మంది ప్రముఖులు ఓడిపోయారు. సోమనాథ్ భారతి మాలవీయ నగర్ స్థానం నుంచి ఓడిపోయారు. దుర్గేష్ పాఠక్ కూడా ఓడిపోయాడు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టలేకపోయింది. ఆ పార్టీ ఒక స్థానాన్ని కూడా గెలిచే పరిస్థితిలో లేదు. ఢిల్లీలో ఆ పార్టీ మరోసారి రిక్తహస్తాలతో వెనుతిరిగింది. సున్నా స్థానాలకే పరిమితం కావడం వరుసగా ఇది మూడోసారి.

ఢిల్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ వైపు దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ.. 27 ఏళ్ల తర్వాత అక్కడ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. బీజేపీ నుంచి ముగ్గురు నలుగురు నేతలు సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేసులో కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ ముందున్నారు. అర్వింద్ కేజ్రీవాల్‌ను ఆయన న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓడించారు. గెలుపొందిన తర్వాత నేరుగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇంటికి వెళ్లి భేటీ అయ్యారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం నేపథ్యంలో బీజేపీ శ్రేణులు దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ బీజేపీ కార్యాలయాల దగ్గర సందడి వాతావరణం నెలకొంది. కేజ్రీవాల్‌పై అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అధికార దాహమే ఆప్ ఓటమికి కారణమని వ్యాఖ్యానించారు.మనం మనం కొట్టాడుకుంటే ఈ రకమైన ఫలితాలే వస్తాయంటూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితులకు ఈ ఎన్నికల్లో ఓటమి చెవిచూశారు. జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలు షాకూర్ బస్తీలో మాజీ మంత్రి సత్యేంద్రజైన్ ఓటమి చెందారు. అలాగే కేజ్రీవాల్, సిసోడియా ఓటమి చెందారు.గ్రేటర్ కైలాష్ అసెంబ్లీ స్థానం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సౌరభ్ భరద్వాజ్ ఓడిపోయారు. ఇక్కడి నుంచి బీజేపీకి చెందిన శిఖా రాయ్ 3 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు.

26 ఏళ్ల తరువాత ఢిల్లీకి రాజా అనిపించుకుంది భారతీయ జనతా పార్టీ. దేశ రాజధానిలో ఊరిస్తున్న విజయం కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగారు కమలనాథులు. కొన్ని నెలల ముందే గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారు. విజయమే లక్ష్యంగా ఢిల్లీ గల్లీల్లో దూసుకుపోయారు.మూడు పర్యాయాలు దేశంలో అధికారాన్ని దక్కించుకున్నా%ౌ% దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం జెండా ఎగరవేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ.. ఈసారి మాత్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన బీజేపీ.. ఈసారి ఆప్‌కు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అధికారాన్ని తమ సొంతం చేసుకుంది. ఇందుకోసం పక్కా సోషల్ ఇంజినీరింగ్ చేపట్టడంతో పాటు ఆప్‌కు ధీటుగా హామీలను ఇచ్చింది కమలం పార్టీ.ఇక ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్‌కు నష్టం కలిగించిందని ఫలితాల సరళి స్పష్టం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుకు కాంగ్రెస్ ముందుకొచ్చినా.. అందుకు కేజ్రీవాల్ నో చెప్పారు. దీంతో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. దాదాపు 7శాతానికి పైగా ఓటింగ్‌ను దక్కించుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్ ఎంతో కొంత చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చింది. ఆప్, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చినట్టు కనిపిస్తోంది. ఇక సొంతంగా పోటీ చేసిన బీజేపీ 48శాతం ఓట్లతో 40కి పైగా సీట్లను గెలుచుకుంది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడివిడిగా పోటీచేయడం వల్ల గెలుపు సాధ్యంకాలేదు.

ఇక గెలుపు కోసం క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. ప్రతి బూత్‌లో కనీసం 50శాతం ఓట్లు సాధించేలా కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అసెంబ్లీ స్థాయిలో గతంలో సాధించిన కంటే 20 వేల ఓట్లను అధికంగా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. గత కొన్ని నెలలుగా బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలించింది. పార్టీ అనుకూల, వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది. తద్వారా వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు వారితో చర్చలు జరిపేందుకు ఆ పార్టీకి అవకాశం దక్కింది. ఇక కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది ఢిల్లీ వదలి తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓటర్ల జాబితా ప్రకారం పార్టీ కార్యకర్తలు వారందరికీ ఫోన్లు చేసి ఓటు వేసేందుకు పిలిపించారు. వీరిలో ప్రధానంగా ఉత్తర్ ప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ నుంచి వచ్చి దిల్లీలో ఉంటున్న ప్రజలపై బీజేపీ దృష్టి సారించింది. వారి ఓట్లను చాలా కీలకంగా భావించిన పార్టీ అధిష్ఠానం ఆయా రాష్ట్రాలకు చెందిన నేతలను ప్రచారకర్తలుగా నియమించింది. ఇది కూడా బీజేపీ గెలుపులో కీలకమనే చెప్పాలి. బూత్, యోజకవర్గ స్థాయిలో పరిస్థితులను గమనించేందుకు జాతీయ స్థాయి నాయకులకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కేంద్ర మంత్రులు, పక్క రాష్ట్రాల్లోని పార్టీ ముఖ్య నేతలకు నిర్దిష్ఠమైన బాధ్యతలు అప్పగించింది. కేంద్రమంత్రులు ఒక్కొక్కరికీ రెండు నియోజకవర్గాలను కేటాయించి అక్కడ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికీ వారే బాధ్యులని స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయిలో పని చేసే బృందం ప్రతిరోజూ అధిష్ఠానానికి నివేదిక ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని %దీఫీ% కొన్ని క్లస్టర్లుగా విభజించింది.

వీటిలో మురికివాడలు, అనధికార కాలనీలు, వీధి వ్యాపారులు ఎక్కువగా నివసించే ప్రాంతాలపై దృష్టి సారించింది. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని, అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీలు ఇస్తోంది. ఈ ప్రక్రియలో ఆర్ఎస్ఎస్ కీలకంగా వ్యవహరించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమల వికాసానికి ఆ పార్టీ ఆ ఇచ్చిన హామీలు అత్యంత కీలకమని చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ తమ మేనిఫెస్టోనూ ప్రకటించింది బీజేపీ. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మూడు విడతల్లో మేనిఫెస్టో ప్రకటించిన కమలం పార్టీ ఎన్నడూ లేనంతగా హామీల వర్షం కురిపించింది. పేద కుటుంబాలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, గర్భిణీలకు 21 వేల ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు రూ.2,500 పెన్షన్, వితంతువులు, నిరుపేద మహిళల రూ.2,500 పెన్షన్, అటల్ క్యాంటిన్లతో 5 రూపాయలకే భోజనం, ఆటో–టాక్సీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, గృహ కార్మికులకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు 1లక్ష వరకు వడ్డీ లేని రుణాలు వంటి హామీలతో ఓటర్లను ఆకట్టుకుంది. వీటితో పాటు యమునా నది ప్రక్షాళన వంటి మరికొన్ని హామీలు ఇచ్చింది. కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసినట్టు ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ దక్కింది. ఇక ఆప్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీకి బాగానే కలిసొచ్చింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్, శీష్‌మహల్ వివాదం, అవినీతి, యమునా కాలుష్యం వివాదం ఆప్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు కేజ్రీవాల్ మానసపుత్రికలైన మొహల్లా హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఈసారి ఓటర్లు పట్టం కట్టలేదు.న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో ప్రత్యక్ష పోరులో పోటీ చేసిన పర్వేష్ వర్మ విజయం నమోదు చేసుకున్నారు. దీంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందు వరుసలో నిలిచారు. గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న పర్వేష్ వర్మ.. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. పర్వేష్ వర్మ తొలిసారిగా మే 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 జాతీయ ఎన్నికలలో తిరిగి ఎన్నికయ్యారు. గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న పర్వేష్ వర్మ.. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు.

బీజేపీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ వర్మ. దేశ రాజధానిలోని అత్యంత ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాలలో ఒకరు. అతని మామ ఆజాద్ సింగ్ ప్రస్తుతం ఉత్తర ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. 1977 నవంబర్ 7న జన్మించిన వర్మ, ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని కిరోరి మాల్ కాలేజీలో చేరారు. ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీని కూడా పొందారు. తొలిసారిగా 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేసి కాంగ్రెస్ ప్రత్యర్థి యోగానంద్ శాస్త్రిని ఓడించారు.

ఆయన 2014 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎంపీగా విజయం సాధించారు. 2019లో తిరిగి ఇదే నియోజకవర్గాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ కమిటీ సభ్యుడిగా, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. వర్మ 2024 ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడ్డారు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో వర్మ తన కాంగ్రెస్ ప్రత్యర్థి మహాబల్ మిశ్రాను 5,78,486 ఓట్ల ఆధిక్యంతో ఓడించారు. వర్మ తన రికార్డును తానే బద్దలు కొట్టడమే కాకుండా ఢిల్లీలో అత్యధిక విజయ ఆధిక్యంతో అభ్యర్థిగా రికార్డు సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలకు పేరుగాంచిన వర్మ, 2020 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఉగ్రవాది అని పిలిచిన తర్వాత ఎన్నికల సంఘం ఆయనపై 24 గంటల పాటు నిషేధం విధించింది.

తాజాగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో ప్రత్యక్ష పోరులో పోటీ చేసిన పర్వేష్ వర్మ విజయం నమోదు చేసుకున్నారు. దీంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందు వరుసలో నిలిచారు. అయితే ముఖ్యమంత్రి పదవిపై ఆయన మాట్లాడటానికి నిరాకరించారు. ఇది ప్రధాని మోదీ విజయమనీ, ఢిల్లీ ప్రజల విజయమనీ చెప్పారాయన. బీజేపీ విజయం సాధించిన వెంటనే పర్వేష్ వర్మ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇంటికెళ్లి ఆయనను కలుసుకున్నారు.

# కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్ పడిందా?

కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కొత్తరేషన్ కార్డులతోపాటు.. ప్రస్తుతం రేషన్ కార్డుల కలిగి.. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ప్రజాపాలన సదస్సులు.. ఈ మధ్య గ్రామ, వార్డు సభల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమంలోనూ దరఖాస్తులొచ్చాయి. లేటెస్ట్‌గా మీ సేవా కేంద్రాల్లో అప్లికేషన్లు స్వీకరించాలని.. డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌర సరఫరాల శాఖ భావించింది. మీ సేవా కేంద్రాల్లో కొత్త ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల స్వీకరణను వెంటనే ప్రారంభించాలని ఆదేశించింది.దీంతో చాలామంది రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాలకు క్యూ కట్టారు. అయితే వారిలో కొంతమందికి నిరాశ మిగిలింది. అప్లికేషన్లు స్వీకరించడం లేదని.. ఇంకా రేషన్ కార్డుల పోర్టల్ ఓపెన్ కాలేదన్న సమాధానం వచ్చింది. దీంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు.

ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసినట్లు వార్తలు వచ్చాయి.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించినట్లు వార్తా కథనాలు ప్రసారమయ్యాయి.. అయితే.. తాము ఆ ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో నిజం లేదంటూ చెప్పింది.

అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో చాలా మంది దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ

గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు.

బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు.

"ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు.

రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

# సోషల్ మీడియాలో హీటెక్కిన చర్చ..! పనీర్, పాలు శాకాహారం కాదట..!

ఇటీవల ఒక వైద్యురాలు చేసిన వ్యాఖ్యలు ఆహారపు అలవాట్లపై పెద్ద చర్చకు దారితీశాయి. కొన్ని ఆహార పదార్థాలు శాకాహారం పరిధిలోకి వస్తాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఒక భారతీయ వైద్యురాలు పనీర్, పాలు శాకాహారం కాదని పేర్కొనడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. జంతువుల నుండి లభించే ఉత్పత్తులు కాబట్టి మాంసంతో సమానంగానే పరిగణించాలని ఆమె వాదించారు.

**వైద్యురాలి వాదన...** ఒక వినియోగదారుడు పనీర్, మూంగ్ దాల్, సలాడ్, పచ్చి కొబ్బరి, వాల్‌నట్స్, ఖీర్‌తో కూడిన భోజనం చిత్రాన్ని పోస్ట్ చేశారు. దానిని ప్రోటీన్, మంచి కొవ్వులు, ఫైబర్‌తో కూడిన శాకాహార భోజనం అని పేర్కొన్నారు. దీనికి స్పందిస్తూ వైద్యురాలు పనీర్, పాలు శాకాహారం కాదు. అవి జంతువుల నుండి లభించే ఆహార పదార్థాలు. చికెన్, చేపలు, మాంసం లాంటివే అని రాశారు.



**ప్రతిస్పందనలు..** ఈ పోస్ట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్ని రేపింది. చాలా మంది ఆమె వాదనను వ్యతిరేకించారు. పనీర్ లేదా పాలు తినడానికి ఎవరూ చంపబడలేదు అని ఒకరు అన్నారు. ప్రాణం తీయబడలేదు అదే ముఖ్యం. శాకాహారం అయితే ఎవరికీ అభ్యంతరం లేదు. ప్రజలు కూరగాయలు మాత్రమే తినాలని నిర్దేశించబడినందున శాకాహారులు కారు. వారు మాంసం తినడానికి వ్యతిరేకం. పాలు మాంసం కాదు అని మరొకరు జోడించారు. మీరు వేగన్ నిర్వచనాన్ని ఉపయోగించి శాకాహారాన్ని నిందిస్తున్నారు. పాలు, మాంసం ఒకేలా ఉండవు. ఇది సామాన్య జ్ఞానం. మీ తెలివైన సాంకేతిక మలుపులు మిమ్మల్ని మరింత బహిర్గతం చేస్తాయి అని ఇంకొకరు వ్యాఖ్యానించారు.

**గుడ్ల గురించి ప్రశ్న...** కోళ్లను చంపకుండానే గుడ్లు ఉత్పత్తి చేస్తే వాటిని మాంసాహారం గా ఎందుకు పరిగణిస్తారని డాక్టర్ కర్పగం ప్రశ్నించారు. ఆమె వ్యాఖ్యలు తీవ్ర ప్రతిస్పందనలకు దారితీశాయి. కొందరు ఆమె తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించారు. మరికొందరు ఈ పోస్ట్ కేవలం ఎక్కువ మందిని ఆకర్షించడానికి చేసిన ప్రయత్నం అని అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో...
## కేటీఆర్‌కు మంత్రి కొండా సురేఖ కౌంటర్

ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ విషయాలను గుర్తుంచుకొని మాట్లాడాలన్నారు. మీ మోదీ అంకుల్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు మీ సోదరిని అభినందించాలని మద్యం కేసును ఉద్దేశించి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగానికి మించిన వారు ఎవరూ లేరని లోక్ సభ ఎన్నికల ఫలితాల ద్వారా మోదీకి అర్థమయ్యేలా రాహుల్ గాంధీ చేశారని పేర్కొన్నారు. వారి నాయకత్వం మీ కుటుంబానికి అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని పదవిని కట్టబెట్టేందుకు సహాయపడిందన్నారు. అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సున్నాతో తుడిచిపెట్టుకు పోయిందని విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రభావాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేయవద్దని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా వెనుకాడుతోందని చురక అంటించారు. నిజంగా అర్హులైన వారిని అభినందించడం మరిచిపోవద్దని, కనీసం నెక్ట్స్ టైమ్ బెటర్ లక్ అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్

తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.మన ఐరన్ లెగ్ రేవంత్ రెడ్డి.. ఢిల్లీ పోయి కాంగ్రెస్ పార్టీకి సున్నా సీట్లు తెప్పించిండని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. శనివారం బిఆర్ఎస్ భవన్ లో జరిగిన సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి అతిపెద్ద స్టార్ క్యాంపెయినర్లు అంటే.. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అని సెటైర్ వేశారు. "రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనతో పేద ప్రజల మీద పడ్డాడు. తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని రోటిబండ తండాలో 110 ఎకరాల భూమి కావాలని 400 మంది పోలీసులను పంపించాడు.హైదరాబాద్ లోని నాచారంలో చెప్పులు కుట్టుకునే అతని దుకాణం, పాలు అమ్ముకునే ఆమెది చిన్న డబ్బాను కూడా వదలకుండా కూలగొట్టించాడు. రేవంత్ రెడ్డిని తెలుగు భాషలో ఉన్న తిట్లన్ని తిడుతున్నారు. వేరే వారైతే సిగ్గుతో చచ్చిపోయేవారు.. రేవంత్ రెడ్డికి సిగ్గు లేదు కాబట్టి బ్రతుకుతున్నాడు" అని కెటిఆర్ విమర్శించారు.

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు: సీఎం చంద్రబాబు

పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## కేజ్రీవాల్ నాయకత్వంలోనే మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు నమ్మారు: కిషన్ రెడ్డి

అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీ మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు విశ్వసించారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీ ప్రజలు మద్యం కుంభకోణంపై తీర్పు ఇచ్చారన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ చివరకు ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని విమర్శించారు.ప్రభుత్వాలు అవినీతిలో కూరుకుపోతే ప్రజలు ఏం చేస్తారో చెప్పడానికి ఢిల్లీ ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు. కేజ్రీవాల్, సిసోడియా లాంటి నేతలను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దీనస్థితిని చూస్తుంటే అందరికీ జాలి కలుగుతోందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి ఇది ఎన్నో ఓటమో లెక్కబెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయిందని విమర్శించారు.అసలు కాంగ్రెస్ పార్టీకి గెలవాలనే ఆలోచన ఎప్పుడూ లేదని ఎద్దేవా చేశారు. కేవలం బీజేపీని, మోదీని ఓడించాలనే ఉద్దేశంతోనే వారు పనిచేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరగడం కాదని, విలువలు పాటించాలని హితవు పలికారు. మద్యం కుంభకోణానికి సంబంధించి ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని, ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉందని ఆయన అన్నారు. ఎన్ని ఉచిత పథకాలు ఇస్తామని చెప్పినప్పటికీ ప్రజలు కేజ్రీవాల్‌ను నమ్మలేదన్నారు. జైలు నుండి పాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలకు ఢిల్లీ ప్రజలు సరైన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఢిల్లీలో కొన్నేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని, బీజేపీ అధికారంలోకి వచ్చినందున ఇక అభివృద్ధి ప్రారంభమవుతుందన్నారు.

## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా: ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

**ఢిల్లీ :** ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ – ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ %–% ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఢిల్లీలో అధికారం కోల్పోయింది.. అయితే.. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం న్యూఢిల్లీ స్థానంలో ఓటమి పాలయ్యారు.. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ నేత పర్వేష్ వర్మ విజయం సాధించారు. అయితే.. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని ఆప్ అధినేత కేజ్రీవాల్ పేర్కొన్నారు. విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా.. బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా.. అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం.. ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

ఆప్ పాలనలో10 ఏళ్లలో ఢిల్లీలో చాలా అభివృద్ధి పనులు చేశామని.. విద్య, వైద్యం, తాగునీటి విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేశామని.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామన్నారు. ఆప్ కార్యకర్తలు ఎన్నికల్లో బాగా పనిచేశారు వారికి అభినందనలు అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

సత్యమేవ జయతే



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతే మనూర్ మనూర్ మండలం మాయికోడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుధాకర్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 49,500 రూపాయలు మరియు తొర్నల్ గ్రామానికి చెందిన కొరారి లాలప్ప గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 15,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్లు సుధాకర్, శివలింగప్ప, మాజీ ఉప సర్పంచ్ మోసిన్,మాజీ ఎంపీటీ రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రకాంత్,నాయకులు శివకుమార్, సంగమేష్, మల్లయ్య, దత్త రెడ్డి పటేల్, గుండ్రెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి కూడా రాకముందే ఎండలు మండిపోవడానికి కారణాలేంటి?



సత్యమేవజయతే నారాయణఖేడ్మహాశివరాత్రి కూడా రాకముందే ఎండలు మండిపోవడానికి కారణాలేంటి?ప్రతి ఏడాది మార్చి-ఏప్రిల్లో ఎండలు పెరుగుతాయి కాని ఈ సంవత్సరము ఫిబ్రవరిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలు 3-4ళీ%జ% అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈసారి వేసవిలో ఎండలు కొంచెం ఎక్కువగా ఉండొచ్చన్నారు. కర్బన ఉద్గారాలు, పట్టణీకరణ, అడవులు తగ్గడం వంటివి దీనికి ముఖ్య కారణమన్నారు. ఈ నెలలో ఉష్ణోగ్రతలు అసాధారణంగా అయితే లేవని వివరించారు.

## కబడ్డీ గర్ల్స్ , ఖోఖో బాయ్స్ ఆటలను ప్రారంభించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి





సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్స్ లో భాగంగా మూడవ రోజున ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని కబడ్డీ గర్ల్స్,ఖోఖో బాయ్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా కబడ్డీ,ఖోఖో,లతో పాటు 200 మీటర్స్ రన్నింగ్ మరియు 400 మీటర్స్ రిలే నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస చారీ, ప్రధాన కార్యదర్శులు జి తిరుపతి రెడ్డి, కే.నర్సిరెడ్డి, కోశాధికారి కే శ్రీకాంత్, గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్, బాచుపల్లి మండల ఆదినారాయణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ అశోక్, జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి, పవన్ కుమార్, మేరీ రేణుక, కే శ్రీనివాస్, పర్వీన్ సుల్తానా, సారిక, మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బా రెడ్డి, రవి రాజా, బల్వంత్, అరుంధతి, శకుంతల, సాయి కుమార్, రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్, రెడ్డి,బాలరాజు, జియస్ రాజు
జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్ వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అడిగేటోడు లేక ఆగమవుతున్న దళితవాడ అభివృద్ధి

**- కుల మతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికై బాటలు వేద్దాం**

**- సెక్రెటరీ కి వినతి పత్రం అందజేసిన గాజుల కృష్ణ ఎస్సీ కాలనీ యువకులు**

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో గత 25 సంవత్సరాల క్రితం నుంచి అభివృద్ధికి నోచుకోలేదు గ్రామ అభివృద్ధి గ్రామ పెద్దలకు పట్టదా ఓట్లప్పుడు పలకరించే గ్రామ నాయకులు ఓట్లు అయిపోగానే వారి సమస్యలను పట్టించుకోవడం లేదు అడిగేటోడు లేక ఆగమయితున్న దళిత వాడ అభివృద్ధి సిసి రోడ్లు లేని మూలంగా మట్టి రోడ్డుపై మురుగునీరు నిలువ ఉండడం వలన అనారోగ్య సమస్యలు బారిన పడుతున్నారు దీని మూలాన మలేరియా డైయేరియా టైఫాయిడ్ డెంగు వంటి వ్యాధులకు గురవుతున్నారు ఈ విషయము చాలా సార్లు గ్రామ పెద్దలకు పంచాయతీ సెక్రటరీ గారికి తెలియజేయడం




జరిగింది అవకాశవాదులుగా మారడం కాదు సమస్యలను పరిష్కారం చేసేవాడే నిజమైన నాయకుడు అయినా దీని మీద ఒక్కసారి కూడా పట్టించుకోలేదు కావున ఇట్టి విషయాన్ని గమనించి గాజుల కృష్ణ ఎస్సీ కాలనీ యువకులు తొ కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని గ్రామ సెక్రెటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# నేటినుంచి రేణుకాదేవి వార్షికోత్సవ వేడుకలు







**మూడురోజుల పాటు నిర్వహణకు ఏర్పాట్లు చేసిన గౌడ సంఘం నేతలు**

**విద్యుత్ దీపాలతో విరాజిల్లుతున్న దేవాలయం**

సత్యమేవ జయతే:మెదక్ నేటి నుంచి జరిగే శ్రీ మాత రేణుకాదేవి ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలకు దేవాలయం ముస్తాబైంది. హవేలి ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలోని శ్రీ మాత రేణుకాదేవి వింశతి ఆలయంలో మూడు రోజుల పాటు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గౌడ సంఘం నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటి రోజు సుప్రభాతం, దీపారాధన గణపతిపూజ, మహాభిషేకము, అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం తో పాటు గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు జరుపుతారు.సోమవారం శ్రీ రేణుకాదేవి కళ్యాణం తో పాటు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం జరిపేందుకు గౌడ సంఘం నేతలు ఏర్పాట్లు చేశారు.మంగళవారం శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ)బోనాలు ఊరేగింపు జరుపుతున్నారు. మూడురోజుల వేడుకలకు హవేలి ఘనపూర్ మండలంలోని ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గౌడ సంఘం ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం..

**కుత్బుల్లాపూర్ మధ్య తరగతి, చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు**

**డా. ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మానాల విజయవంతం**

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం**

**సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం**

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 8, సత్యమేవ జయతే ప్రతినిధి:-

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్నాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.







## 3,94,232 మంది రైతులకు రైతుబంధు కోత పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

సత్యమేవ జయతే తెలంగాణ ఎకరం వరకు ఉన్న రైతులకు గత వానాకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వారికంటే 3,94,232 మంది రైతులకు కోత పెట్టినట్టు అంగీకరించిన వ్యవసాయ శాఖగత వానాకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం వరకు 22,55,181 మంది రైతులకు చెందిన 12,85,147 ఎకరాలకు రూ.642.57 కోట్ల రైతుబంధు ఇచ్చింది.ఈ యాసంగిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎకరం వరకు కేవలం 18,60,949 మంది రైతులకు చెందిన 12,21,820 ఎకరాలకు రూ.610.91 కోట్ల రైతుబంధు మాత్రమే ఇచ్చింది అని వ్యవసాయ శాఖ వెల్లడించింది.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





**జిల్లాలోని అన్ని సంక్షేమం పాఠశాలలు వసతిగృహాల్లో మెనూ పగడ్బందీగా మలు చేయాలి.**

**నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న జిల్లా కలెక్టర్**

**సత్యమేవ జయతే న్యూస్: మెదక్** చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన జిల్లా కలెక్టర్ ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ పకడ్బందీగా అమలులో సంతృప్తి వ్యక్తపరిచారు.
అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు సందర్భంగా చేర్యాలలో బిజెపి నాయకుల సంబరాలు

సత్యమేవ జయతే -సిద్దిపేట సిద్దిపేట జిల్లా చేర్యాలలో శనివారం నాడు బిజెపి నాయకులు,కార్యకర్తలు కలిసి ఢిల్లీలో బిజెపి గెలిచిన సందర్భంగా రోడ్డుమీద సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి,మిఠాయిలు పంచి సంబరాలు జరిపాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత బిజెపి విజయం సాధించిందన్నాడు.ఢిల్లీ పీఠంలో భారతీయ జనతా పార్టీకి ఒక స్థానం కల్పించడం శు భసూచకం అని అన్నాడు.ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి కుంభ కోణాలతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం చరిత్రత్మక తీర్పు అని అన్నాడు.ఇది నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఈరోజు సుస్థిరమైన పాలన,నీతివంతమైన పాలన,స్వచ్ఛమైన పాలన అది కేవలం బిజెపి ద్వారానే సాధ్యమైతుందని,ఆ దిశగా ప్రజలు గుర్తించి అఖండమైన ఘనవిజయన్ని అందించిందన్నాడు.అదేవిధంగా ప్రజలను అన్ని వర్గాలను అన్ని కుల మతాలకు అతీతంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని నమ్మకంతో ఇవ్వడం జరిగిందనీ అన్నాడు.అదేవిధంగా కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయం అని



అన్నాడు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి,జడ్పిటిసిలు భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నాడు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు,నర్ర మహేందర్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,బిజెపి సీనియర్ నాయకులు ముచ్చంతుల సిద్ధారెడ్డి,పూర్మ సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ డిఫీట్, కేసీఆర్ రిపీట్

**చింత ప్రభాకర్ గారు సంగారెడ్డి ఎమ్మెల్యే**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు . ..
౨- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైంది...కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి. ..౨- తెలంగాణలో హామీలు అమలు చేయకుండా ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రనా ఓట్లు పడవు.. ఢిల్లీ ఫలితాల్లో కాంగ్రెస్ కు గుండు సున్న. ..౨- తెలంగాణలో కూడా కాంగ్రెస్ పాలనాలపై ప్రజలు గుస్సామీద ఉన్నారు... గ్యారంటీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని నిలదీసుడు ఖాయం. ..౨-మాట తప్పుడు మడమ తిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు... రైతు రుణమాఫీపై ఇప్పటి ప్రభుత్వానికి స్పష్టత లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తాం

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో.. వరంగల్ డీటీసీ అరెస్టు

**సత్యమేవ జయతేం ఉమ్మడి వరంగల్** ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు.వరంగల్, జగిత్యాల, హైదరాబాద్‌లలో ఏకకాలంలో ఏసీబీ సోదాలు
ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు. హనుమకొండ పలివేల్పుల రహదారిలోని దుర్గా కాలనీలో ఉంటున్న శ్రీనివాస్ ఇంటికి ఉదయం 9 గంటలకు చేరుకున్న అనిశా అధికారులు ఆదాయ పత్రాలు, దస్తావేజులు, స్థిర, చరాస్తులకు సంబంధించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ స్వస్థలమైన



డీటీసీ పుప్పాల శ్రీనివాస్

జగిత్యాలతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సుమారు 10 గంటలపాటు ఆయన్ను విచారించారు. ఇంట్లోని పలు దస్తావేజులు పరిశీలించిన అనంతరం హసన్‌పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తీసుకుని వచ్చి పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. అనంతరం తిరిగి ఆయన్ను ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి.

**రూ.4.04 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు**


అనిశా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.4.04 కోట్ల అక్రమాస్తులు గుర్తించారు. ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. ఈ మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి పుప్పాల శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. గతేడాది ఫిబ్రవరిలో ఉమ్మడి వరంగల్ డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన అంతకుముందు హైదరాబాద్ రవాణాశాఖ కార్యాలయంలోపనిచేశారు.

## సెల్ ఫోన్లు పోతే సీఈఐఆర్ యాప్ లో నమోదు చేసుకోవాలి:రూరల్ ఎస్సై శ్రీకాంత్



**సత్యమేవ జయతే- గద్వాల్** గద్వాల్ రూరల్‌లి ప్రజలకు ఎంతో ఉపయోగం ఉన్న సీఈఐఆర్ యాప్ ను వినియోగించాలని, సెల్ ఫోన్లు పోతే అందులో వివరాలు నమోదు చేస్తే పోలీసులు స్వాధీనం చేసుకొని అప్పగిస్తారని రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.శనివారం ఆయన తన పోలీస్ కార్యాలయంలో 12 మంది బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించారు.అనంతరం విలేకరులతో రూరల్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం టెలికం సంస్థ ద్వారా సిఈఐఆర్ ఆప్ తీసుకొచ్చిందని, ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఒకవేళ మన సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, పోయినా కూడా సిఈఐఆర్ యాప్ లో వివరాలు నమోదు చేస్తే ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తారని తెలిపారు. గతంలో ఈ యాప్ ద్వారా చాలా మంది బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రభాకర్, రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు...

## నీటిని పొదుపు చేద్దాం పశు పక్షాదులను కాపాడుకుందాము




సత్యమేవజయతే గత కొన్ని రోజులుగా నేను వివాహాలు లేదా ఇతర శుభకార్యాలకు హాజరైనప్పుడు అతిథులకు బాటిల్ వాటర్ అందించడం గమనించాను. చాలా మంది అతిథులు ఒక సిప్ తాగడం మరియు మిగిలిన నీటిని వదిలివేయడం చూడటం బాధాకరం.ఆ సీసాలను క్లీనర్లు తీసి చెత్తబుట్టలో పడేస్తారు.
ఎంత వ్యర్థం! ! !
దయచేసి మిగిలిన నీటి బాటిల్ను మీతో తీసుకెళ్లమని లేదా మొక్కలు/పక్షులకు నీరు పెట్టడం వంటి ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించమని నేను మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను.
దేశవ్యాప్తంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో వేసవి సమీపిస్తునందున మనం కరువును ఎదుర్కొంటాము, ప్రజలు నీటి కోసం ఎంతో కష్టపడాలిసిన సమయం. ప్రతి నీటి చుక్కను ఆదా చేయడం ప్రారంభించాల్సిన సమయం ఇది.నీటిని కాపాడి, మిగతా ప్రాణులను కాపాడుకుందాము

## స్వయం పరిపాలన దినోత్సవం



సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా అఖిల ఆర్జేడిగా జస్వంత్ కలెక్టర్గా ప్రవలిక డీఈవోగా సానియా ఎంఈఓ గా మహేశ్వరి డిప్యూటీ కలెక్టర్గా శివ ప్రసాద్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్గా సృజన్ పాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలుగా పి జస్వంత్ సోనీ సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శంకర్ గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిం

## జమిలి ఎన్నికలు వస్తే బిజెపి ప్రభుత్వానికి అధికారం. దిశ కమిటీ సభ్యుడు వడ్ల నందు



**సత్యమే జయతె వికారాబాద్ టౌన్** . ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం విజయం సాధించి అధికారం చేపట్టిందని వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వడ్ల నందు వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలోఅన్నారు. జెమిలి ఎన్నికలు వస్తే దేశవ్యాప్తంగా బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఢిల్లీ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి శివరాజ్ శ్రీధర్ రెడ్డి దారుర్ మండల అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు .

## జర్నలిస్టుల హెల్త్ కార్డులపై మంత్రి దామోదర కీలక హామీ



**సత్యమేవ జయతే- హైదరాబాద్** జర్నలిస్టుల హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను టిడబ్ల్యూజేఎఫ్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య, ఉపాధ్యక్షుడు గుడిగ రఘు, కార్యదర్శి బి జగదీష్, కార్యవర్గ సభ్యురాలు పి విజయ, హెచ్ యు జె అధ్యక్షుడు అరుణ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజ నర్సింహా మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులతోపాటు జర్నలిస్ట్‌ల విషయమై ప్రభుత్వం దృష్టి సారించినట్టు చెప్పారు. హెల్త్ కార్డులపై ఇప్పటికే పలుమార్లు చర్చించినట్లు తెలిపారు. కొత్త విధానంపై చర్చలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని తన పేషి అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఒక శాతం కాంట్రిబ్యూషన్ ఇచ్చేందుకు ఉద్యోగులు అంగీకరించారని స్పష్టం చేశారు. జర్నలిస్టుల కాంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే భరించేలా పరిశీలిన చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డులు పని చేస్తున్నాయని మంత్రి దామోదర రాజ నర్సింహా స్పష్టం చేశారు.

సత్యమేవ జయతే



## జిన్నారం మండలం కొడకాంచి ఆదినారాయణ స్వామిని దర్శించ్చుకున్న బి ఆర్ స్ పార్టీ నాయకులు



**సత్యమేవ జయతే -జిన్నారం** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కొడకాంచి ఆదినారాయణ స్వామి జాతరకు హాజరైన బి ఆర్ స్ పార్టీ నాయకులు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమం జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు,గోవర్ధన్ రెడ్డి గారు,కోలన్ బాల్ రెడ్డి గారు, ఆదర్ష్ రెడ్డి గారు, మాణిక్ యాదవ్,కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ శివరాజ్, శ్రీశైలం,మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, నరేందర్, ఆకుల భార్గవ్,డైరెక్టర్ మోహన్, గోపి గౌడ్,కృష్ణ, భీమ్ రావు, నిఖిల్ గౌడ్, గణేష్,శ్రీకాంత్ గౌడ్,పరమేష్ రెడ్డి,గద్దే గణేష్,సాయి గౌడ్,శెట్టి సత్తి,భాస్కర్ వెంకటేష్,సుభాష్, టైగర్ శ్రీకాంత్,అనిల్, వికాస్, వికీ,తదితరులు హాజరైనారు

## గుర్తుతెలియని శవం లభ్యం



**సత్యమేవ జయతే -మెదక్** చాముండేశ్వరి ఆలయానికి సమీపంలోని నదిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవము ఉన్నది వయసు 30ు35 సం"ల మధ్య వయస్సున్న మృతదేహం ఉన్నది మృతుడు 5.1అడుగుల ఎత్తు ఉంటుందని, లేత ఆకుపచ్చ రంగు చొక్కా, మృతదేహంపై యాష్ కలర్ ప్యాంట్, తలపై వెంట్రుకలు, నల్ల గడ్డం,ఉన్నది పైన ఫోటో లోఉన్న వ్యక్తిని గుర్తుపట్టినచో ఈ క్రింది నెంబర్ లకు సమాచారము ఇవ్వగలరని మనవి ఎస్సై పిచిలిపిచెడ్ 8712657943
ఏ ఎస్ ఐ చిలిపిచెడ్ 8712576121...

## ట్రాన్స్ జెండర్లు వసూళ్లకు పాల్పడితే కేసులు : సీఐ




**సత్యమేవ జయతే -గద్వాల్** గద్వాల్ జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ల ఆగడాలు మితిమీరి పోయాయని గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను మండి పడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ లతో సమావేశం నిర్వహించారు. బలవంతపు వసూళ్లు చేయకూడదని హెచ్చరించారు. శుభకార్యాల్లో ఇండ్లకు వెళ్లి హల్చల్ చేయడం వంటి పనులు చేయకూడదన్నారు. ఆగడాలు ఆపకుంటే కఠినంగా చర్యలు ఉంటాయని.. కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## సంగారెడ్డి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్ గా పి .నరేష్



**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి మండలం నూతన డిప్యూటీ తహసీల్దార్ గా శుక్రవారం పి నరేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు.

## పీసరి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో గండి మైసమ్మ చౌరస్తాలో సంబరాలు



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిధిగా ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్భంగా గండిమైసమ్మ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్ర%శీ% లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తిస్గడ్ రాజస్థాన్ హర్యానా ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రం లో మోడీ పాలనకు పట్టం కడుతున్నారంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు దేశ భద్రత మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్భంగా ముందుగా నరేంద్ర మోడీగారి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి,సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్,పిట్ల లక్ష్మణ్,మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వీనర్ ఆకుల విజయ్,ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రసాద్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు డిల్లీ బీజేపీ విజయోత్సవ బౌరంపేట్ సంబరాలలో మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ మంగమ్మ,జీఎస్ ఆర్ నర్సింహా చారి,డి సీతారాంరెడ్డి,ఎస్ సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కొమ్ము ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉద్యమకారులను నిత్యం ప్రజల కోసం పనిచేసే వారికే ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాలని

### బిసి ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు మెజార్టీగా ప్రధానంగా టిక్కెట్లు ఇవ్వాలని

### ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఈరోజు జరిగిన ముఖ్యుల సమావేశంలో ముంజల బిక్షపతి గౌడ్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉద్యమకారులను నిత్యం ప్రజల కోసం పనిచేసే వారికే ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాలని బిసి ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు మెజార్టీగా ప్రధానంగా టిక్కెట్లు ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఈరోజు జరిగిన ముఖ్యుల సమావేశంలో ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు

సత్యమేవ జయతే - ములుగు

ములుగు : గతంలో కొంతమంది తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా ఉద్యమంలో చిన్నప్పటినుండి ఎంతోమంది ఇప్పటివరకు ప్రజల కోసం పనిచేస్తూ ఉద్యమాలలో ఉన్నారు అయినా ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించడం లేదు బీసీ ఎస్టీ ఎస్సీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వడం లేదు గతములో ఏదో రకంగా ప్రజల కోసం ఉద్యమాలు నిర్వహించిన వారు కూడా ఉన్నారు ప్రజల కోసం పనిచేసిన వారు ఉన్నారు ఎన్నికలప్పుడే ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల అప్పుడే ఉద్యమకారులను గుర్తిస్తాం ప్రజల కోసం పని చేసే వారిని గుర్తిస్తాం అని అంటారు తర్వాత మరిచిపోతారు అందుకే స్థానిక ఎన్నికలలోనైనా జడ్పిటిసి కావచ్చు జడ్పీ చైర్మన్ కావచ్చు ఎంపీపీ మున్సిపల్ చైర్మన్ సర్పంచ్ ఎంపీటీసీ ఇప్పుడు ఇవన్నీ స్థానిక ఎన్నికలు ఉన్నాయి వాటిలో ఏది అయినా ఉద్యమకారులకు ఇస్తారా ఇవ్వరా అనేది స్పష్టమైన ప్రకటన చేయాలి లేకుంటే మేమే స్వతంత్రంగా కూటమిగా అభ్యర్థులను నిలబెడతాం అందుకే ఈనెల 13వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు ఉత్సవంతులు విద్యావేత్తలు యువకులు ఉద్యమకారులు ప్రజల కోసం పనిచేసినవారు తప్పక హాజరుకావాలని ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిస్తున్నారు మనం కూర్చొని చర్చించుకుని భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తాం గతంలో ఉద్యమంలో అక్రమ అరెస్టులు కేసులు జైలు జీవితం నిత్యనిర్బంధాన్ని ఎదుర్కొని ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర ములుగు జిల్లా ఉద్యమంలో ప్రముఖ పాత్ర గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల ములుగు మున్సిపాలిటీ మల్లంపల్లి మండలం పోడు భూములకు పట్టాలు ఇంకా ఎన్నో సమస్యల పైన ఇప్పటికే నిరంతరం ప్రజల కోసం ఇప్పటికీ పని చేస్తున్నాం అందుకే గుర్తించాలని ప్రధాన రాజకీయ పార్టీలను కోరుతున్నాం త్వరలోనే ప్రధాన రాజకీయ పార్టీలకు లెటర్లు కూడా ఇవ్వడం జరుగుతుంది మన సమస్యలు వివరించడం జరుగుతుంది మన సమస్యలు పరిష్కరించినచో మనకు గుర్తింపు ఇవ్వనిచో మనమే జడ్పిటిసిగా ఎంపీటీసీలుగా సర్పంచులుగా పోటీలో నిలబెడతాం ప్రధాన రాజకీయ పార్టీలను ఎండగడదాం ప్రజల వద్దకు మనమే పోదాం ప్రధాన రాజకీయ పార్టీలు మనకు అవకాశం ఇవ్వకుంటే కమ్యూనిస్టులైన సిపిఐ సిపిఎం బహుజన సమాజ్ పార్టీ దళిత శక్తి పార్టీ తెలుగుదేశం పార్టీ ఎం సిపిఐ పార్టీ ఈ ప్రధాన రాజకీయ పార్టీలను కలుపుకొని కూటమిగా ఏర్పడి ఆ రాజకీయ పార్టీలతో కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటాం ప్రజల కోసం పనిచేసే వారు అనుకుంటే తప్పకుండా నేను పెట్టే కూటమిలో తప్పకుండా కలిసి రావాలని కోరుకుంటున్నాను మనం ఒకటి కాకుంటే ఓట్లు చీలడం వలన ప్రధాన రాజకీయ పార్టీలకు అనుకూలమవుతుంది అందుకే ఐక్యంగా ఎవరికి ఎక్కడ పోటీ చేయాలో నిర్ణయించుకొని ఎవరి కి ఎక్కడ బలం ఉంటుందో అక్కడ అభ్యర్థులు నిలబెడదాం కావున అన్ని రాజకీయ పార్టీలు 13న జరిగే సమావేశానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిస్తున్న మీ శ్రేయోభిలాషి ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిస్తున్నాం ఎందుకంటే స్థానిక ఎన్నికలలో అభ్యర్థులని చూస్తారు మంచి వ్యక్తి కాదా అవునా చూస్తారు ప్రజలకు అందుబాటులో ఉంటడా ఉండడా అని కూడా చూస్తారు మా కోసం పనిచేస్తాడా చేయడా అని కూడా చూస్తారు అందుకే స్థానిక ఎన్నికలలో మన సత్తా ఏమిటో నిరూపించుకోవాలి మనం ఇప్పుడు పోటీ చేయకుంటే ఎప్పుడు పోటీ చేస్తాం ఇంకా ఎప్పుడు మనం గెలుస్తాం మనం ఎప్పుడు ప్రజా ప్రతినిధులు అవుతాం మనం కష్టపడి ప్రజల కోసం పనిచేస్తున్నాం ఉద్యమాలు చేసిన చరిత్ర మనకున్నది అందుకే సమావేశం తప్పకుండా ప్రతి ఒక్కరూ రావాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పిలుపునిచ్చారు పాల్గొన్నవారు కల్వల సంజీవ రాజు వెంకన్న సాంబయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణపై భీమ్ ఆర్మీ చీఫ్ వనం

### మహేందర్ డిమాండ్ %-% జనాభా ప్రాతిపదికన సమాన న్యాయం తప్పనిసరి

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్: ఎస్సి వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తిరిగి సమీక్ష జరపాలని భీమ్ ఆర్మీ రాష్ట్ర చీఫ్ వనం మహేందర్ డిమాండ్ చేశారు. ఆయన తెలంగాణ సీఎం ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ, ప్రస్తుతం అమలులో ఉన్న ఎస్సి విభజనలో అనేక అసమతుల్యతలు ఉన్నాయని, కొన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని వ్యాఖ్యానించారు.

ఎస్సి వర్గీకరణలో ఉన్న లోపాలు %-% సమగ్ర సమీక్ష అవసరం

ప్రస్తుతం ఎస్సిలు గ్రూప్-ఎ, గ్రూప్-బీ, గ్రూప్-సిగా విభజించబడ్డారు. అయితే, ఈ విభజన సమర్థవంతంగా లేకపోవడం వల్ల కొన్ని కులాలు మరింత వెనుకబడుతున్నాయి. అత్యంత అభివృద్ధి చెందిన ఎస్సి కులాలు, ఇంకా వెనుకబడి ఉన్న కులాలు, మధ్యస్థంగా ఉన్న కులాలు %-% వీటిని వారి జనాభా ఆధారంగా సమానంగా వర్గీకరించాలి. ఎస్సి కులాల జనాభా ప్రకారం రిజర్వేషన్లు సమంగా పంచాలి. ప్రస్తుతం 15% ఉన్న ఎస్సి రిజర్వేషన్‌ను 18%కి పెంచాలి %-% తద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది.

ఎస్సీ వర్గీకరణకు 2011 జనగణన ప్రకారం గణాంకాలు తీసుకున్నప్పటికీ, బీసీ కుల గణన కోసం తెలంగాణ ప్రభుత్వం 2024లో చేసిన సర్వే నమ్మదగినదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ ప్రధాన డిమాండ్లు:

- జనాభా ప్రాతిపదికన ఎస్సి కులాల వాటాను ఖచ్చితంగా నిర్ణయించాలి.
- ప్రస్తుత 15% రిజర్వేషన్‌ను 18%కి పెంచి, సమానత్వాన్ని కల్పించాలి.




- ఎస్సి రిజర్వేషన్ల పంపిణీలో అసమానతుల్ని తొలగించాలి.
- ఎస్సి వర్గీకరణపై కమిషన్ నివేదికలో ఉన్న లోపాలను సవరించి, పునఃసమీక్షించాలి.
- తెలంగాణ ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:
- ప్రతి ఎస్సి కులానికి వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరిగేలా చూడాలి.
- వెనుకబడిన ఎస్సి వర్గాలను ముందుకు తేవడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

విద్య, ఉద్యోగాల్లో అన్ని ఎస్సి వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలి.

- భవిష్యత్ కార్యాచరణ:

భీమ్ ఆర్మీ తెలంగాణ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ తెలిపారు. %ాజ% వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసి, సమానత్వం కోసం తగిన చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన కౌటాల యూత్ అధ్యక్షుడు

**సత్యమేవ జయతే - హైదరాబాద్**

హైదరాబాద్ : హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర నాయకులు డాక్టర్. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారితో సిర్పూర్ టీ, నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కౌటాల మండల యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి కార్తీక్ గారు కేటీఆర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

కార్తీక్ మాట్లాడుతూ సిర్పూర్ టీ నియోజకవర్గంలోని పలు సమస్యలు ప్రధానంగా కౌటాల మండలంలోని సమస్యలని కేటీఆర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

కేటీఆర్ గారు మాట్లాడుతూ సిర్పూర్ టీ, నియోజకవర్గంలో ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నా వంతు కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయ్యాలని చెప్పడం జరిగింది.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ పోటీలు













**సత్యమేవ జయతే -సంగారెడ్డి** తెలంగాణ పలు జిల్లాల నుండి డాక్టర్ల టీమ్ లు ఈ పోటీలలో పాల్గొన్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా జగ్గారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యం కోసం పాటుపడే డాక్టర్ల ఆరోగ్యం కోసం క్రికెట్ పోటీలు దోహద పడతాయని అన్నారు చాలా మంచి ఆలోచన తో ఈ పోటీలు పెట్టారని ఐఎంఏసభ్యులను ప్రశంసించారు శివసేనా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది అన్నారు ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యం అన్నారు ఇలాంటి క్రీడలు ఎప్పుడు నిర్వహించిన తమ తోడ్పాటు ఉంటుంది అన్నారు టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారు మాట్లాడుతూ ఈ పోటీలు సంగారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు డాక్టర్లు ఆరోగ్య సమాజాం చాలా కష్టపడతారు వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎంఏఅధ్యక్షులు డాక్టర్ కిరణ్ ప్రధాన కార్యదర్శి మాజీ గ్రంధాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్ కంది మండలపార్టీ అధ్యక్షులు మోతి లాల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలా మిత్రా కమిటీ మిస్టర్. సి.ఎం. మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్, బోవెన్‌పాలియిన్ ఒక ముఖ్యమైన సంఘటనగా రామన్, మాలా మిత్రా కమిటీ మిస్టర్ సి.ఎమ్. డాక్టర్ బి.ఆర్ వద్ద రామన్. అంబేద్కర్ విగ్రహం, సద్నా మందిర్ "ఎక్స్" రోడ్, రిసలబజార్, సెకండరాబాద్ వద్ద ఉంది, తన నామినేషన్ను మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బోవెన్‌పల్లిగా జరుపుకుంటారు.



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : ఈ ప్రతిష్టాత్మక సందర్భం మిస్టర్ రామన్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది మరియు అనేక గౌరవనీయమైన వ్యక్తులు మరియు సమాజ నాయకులు హాజరయ్యారు. ఫెలిసిటేషన్ ప్రోగ్రాం గొప్పతనాన్ని నిర్వహించారు మరియు మిస్టర్ రామన్‌ను గౌరవించటానికి కలిసి వచ్చిన శ్రేయోభిలాషులు మరియు కమిటీ సభ్యుల ఆకట్టుకునే సేకరణను చూసింది. సమాజానికి ఆయన చేసిన కృషి మరియు ప్రముఖ స్థానానికి ఆయన నియామకం కోసం. సమాజం యొక్క మంచి కోసం అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తులను గుర్తించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి మాలా మిత్రా కమిటీ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. హాజరైనవారికి పి.డి. అశోక్, పృథ్వీరాజ్, రమేష్ కమలా, కె. విజయ్ కుమార్, కె. కృష్ణ, కె.జి. రవి, పి.ఎన్. సంజయ్, కె.జి. రాజు, పి.ఎన్. ఉదయ్ కుమార్, నర్సింహ, డి.ఆర్. రంగా స్వామి, యం.ఆర్ . పావన్ కుమార్, బీ.ఎస్. శ్యామ్ శరణ్, తులాసి, చిట్టి బాబు, శ్రీనివాస్ మరియు మరెన్నో. వారి ఉనికి ఈ సందర్భం యొక్క ప్రాముఖ్యతను పెంచింది మరియు సమాజంలోని సంఘీభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంఘటనను తగ్గించడం, హాజరైనవారు హృదయపూర్వక ప్రసంగాలు అందించారు, మిస్టర్ రామన్ సాధించిన విజయాలు, నాయకత్వ లక్షణాలు మరియు మార్కెట్ యార్డ్ కమిటీ అభివృద్ధి కోసం అతని దృష్టిని హైలైట్ చేశారు. పురోగతి మరియు వృద్ధిని నిర్ధారించడానికి కీలక పదవుల్లో తనలాంటి నాయకులను నిబద్ధత గల నాయకులను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. రామన్ తన ప్రసంగంలో, మాలా మిత్రా కమిటీకి మరియు హాజరైనవారికి వారి అచంచలమైన మద్దతు మరియు ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అతను తన కొత్త పాత్రలో శ్రద్ధగా పని చేస్తానని మరియు మార్కెట్ మరియు దాని వాటాదారుల సంక్షేమానికి దోహదం చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఐక్యత మరియు సహకారాన్ని పెంపొందించడంలో సమాజం యొక్క ప్రయత్నాలను కూడా అతను అంగీకరించాడు. మాలా మిత్రా కమిటీ అంకితభావం మరియు దృష్టిని ప్రేరేపించే మరియు నడిపించే వ్యక్తులను గుర్తించడం ద్వారా ఒక ఉదాహరణను కొనసాగిస్తోంది, మంచి రేపు కోసం సామూహిక సంకల్పాన్ని బలోపేతం చేస్తుంది.


## ధరణి స్కాం : మార్టిగేజ్ మతలబు!

### పంట రుణంగా వాణిజ్య రుణానికి స్లాట్.. మార్టిగేజ్ విలువ చెల్లించకుండా రిజిస్ట్రేషన్

### ధరణిలో అధికారులు, ఆపరేటర్ల చేతివాటం

### ప్రభుత్వ ఆదాయానికి రూ. కోట్లలో గండి

### ఆడిట్ లేకపోవడంతో అక్రమాలకు అవకాశం




**సత్యమేవ జయతే %-% హైదరాబాద్**హైదరాబాద్ : ఒక రైతు తన అనుభవంలో ఉన్న 10 ఎకరాలకు వ్యవసాయ రుణం తీసుకోవాలంటే మార్టిగేజ్ చార్జీ చెల్లించాల్సిన పని లేదు. కేవలం డాక్యుమెంట్ చార్జీతో పంట రుణం పొందవచ్చు.

ధరణి పోర్టల్‌లో ఉన్న చిన్న లొసుగును అడ్డు పెట్టుకుని సర్కారు ఖజానాకు భారీగా గండి పెడుతున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని అధికారులు, ఆపరేటర్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారు. దీనిపై తహసీల్దార్ల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక రైతు తన అనుభవంలో ఉన్న 10 ఎకరాలకు వ్యవసాయ రుణం తీసుకోవాలంటే మార్టిగేజ్ చార్జీ చెల్లించాల్సిన పని లేదు. కేవలం డాక్యుమెంట్ చార్జీతో పంట రుణం పొందవచ్చు. అదే వ్యక్తి తన 10 ఎకరాలు తాకట్టు పెట్టి వాణిజ్య అవసరాలకు రుణం పొందాలంటే భూమి విలువలో మార్టిగేజ్ చార్జి 0.6 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడే ఆపరేటర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఉదాహరణకు.. ఒక మార్టిగేజ్ డాక్యుమెంట్ విలువ రూ.44 లక్షలు ఉందనుకుందాం. దానిపై ఒక రైతు పంట రుణం తీసుకుంటే రూ.50 డాక్యుమెంట్ చార్జి చెల్లిస్తే సరిపోతుంది. అదే, వాణిజ్య రుణం తీసుకుంటే మాత్రం మార్టిగేజ్ విలువలో 0.6 శాతంబీ డాక్యుమెంట్ చార్జి రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. రుణం ఎంత తీసుకున్నా.. డాక్యుమెంట్ విలువపై ఈ మార్టిగేజ్ విలువ 0.6 శాతాన్ని చెల్లించాల్సిందే.అంటే, డాక్యుమెంట్ విలువ రూ.44 లక్షలు అనుకుంటే.. దానికి మార్టిగేజ్ విలువగా రూ.26,400 చెల్లించాల్సి ఉంటుంది. ఇలా వాణిజ్య రుణం తీసుకోవాలంటే ధరణి రిజిస్ట్రేషన్ సమయంలో 'మార్టిగేజ్ వితవుట్ పొజిషన్' అనే ఐచ్ఛికాన్ని ఎంపిక చేసి స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన రూ.26,450 చెల్లించాల్సి ఉంటుంది. అదే పంట రుణం తీసుకోవాలంటే మాత్రం 'మార్టిగేజ్ డీడ్ బై స్మాల్ ఫార్మర్ ఇన్ ఫేవర్ ఆఫ్ పీఏసీ లేదా గ్రామీణ బ్యాంక్స్, షెడ్యూల్డ్ బ్యాంక్స్' అనే ఐచ్ఛికాన్ని ఎంపిక చేసుకోవాలి. అప్పుడు కేవలం డాక్యుమెంట్ చార్జీగా 50 రూపాయలకు మాత్రమే చలానా జెనరేట్ అవుతుంది. సరిగ్గా, ఇక్కడే ఆపరేటర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వాణిజ్య రుణం తీసుకున్నా దానిని పంట రుణంగా పేర్కొంటున్నారు. మార్టిగేజ్ విలువలో సగానికి సగం నొక్కేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సిన తహసీల్దార్లు కూడా తమ వాటాలు తీసుకుని వాణిజ్య రుణాలు తీసుకునే వారిని కూడా పంట రుణాల ఖాతాలో చూపి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. దీనివల్ల సర్కారు ఆదాయానికి కోట్ల రూపాయల్లోనే గండి పడుతోంది. నిజానికి, ధరణి రిజిస్ట్రేషన్లపై ఏటా ఆడిట్ జరగాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకూ అస్సలు ఆడిట్టే జరగలేదు. ఈ అంశాన్ని పట్టించుకునేవారూ లేరు. దాంతో, ఈ గోల్‌మాల్ వ్యవహారం యధేచ్ఛగా సాగిపోతోంది. ధరణిలో రోజుకు 3500 స్లాట్‌లు బుక్ అవుతుండగా.. వాటిలో రిజిస్ట్రేషన్లు 2000 నుంచి 2500 వరకూ జరుగుతున్నాయి. అంటే, రోజుకు ఏ స్థాయిలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా దీనిపై ఆడిట్ చేస్తే ప్రభుత్వ ఖజానాకు ఎన్ని కోట్ల రూపాయలు నష్టం జరిగిందనేది తెలుతుంది.

పొరపాటు జరిగితే ఎవరిది బాధ్యత!?

ఒక చిన్న పొరపాటు లేదా ఉద్దేశపూర్వకంగా ఐచ్ఛికం తీసుకోవడంలో మార్పు చేస్తే చలానా కట్టాల్సిన సొమ్ములో భారీ తేడా కనిపిస్తోంది. మార్టిగేజ్ విలువకు సంబంధించి ప్రభుత్వం విధించిన రుసుం 0.6 శాతం చెల్లించకుండా కేవలం డాక్యుమెంట్ చార్జి మాత్రమే చెల్లించే వెసులబాటు ఉంది. మరి ఇలాంటి పొరపాటు జరిగితే దానికి ఎవరు బాధ్యత తీసుకోవాలనే విషయమై రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రిజిస్ట్రేషన్ సమయంలో సరైన ఆప్షన్ ద్వారా స్లాట్ బుక్ చేశారా లేదా అన్నది సంబంధిత రిజిస్ట్రార్ చూసుకోవాలి. అది వారి బాధ్యత. స్లాట్ బుక్ చేసే సమయంలో ఐచ్ఛికాల్లో ఆపరేటర్లే మార్పు చేసినా రిజిస్ట్రార్‌దే బాధ్యత అవుతుంది. ఆడిట్ సమయంలో ఈ విషయాలు వెలుగులోకి వస్తే ఆయన్నే బాధ్యున్ని చేస్తారు. రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్‌ను పరిశీలించి కంప్యూటర్ ఆపరేటర్‌కు తగిన జాగ్రత్తలు చెప్పాల్సిన బాధ్యత కూడా రిజిస్ట్రార్ మీదనే ఉంటుంది.

## తెలంగాణ భవన్ లో జరిగిన సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలు కోపంగా ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు కొడతారు.

ముఖ్యమంత్రి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు.

ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారు.

తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నరు.

ఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్ కు ఏమున్నదో ఆలోచించుకోవాలి.

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల మనుషులె కానీ చేతల ప్రభుత్వం కాదు అని అర్థమైంది.

తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రంగా వ్యతిరేకత నెలకొని ఉంది.

140 ఎకరాల భూముల కోసం కొడంగల్ లోని ఒక ఊరికి 450 మంది పోలీసులను సీఎం పంపించడం జరిగింది.

తెలంగాణలో పేదవాళ్లు బతక వద్దా? వాళ్ళ ఇల్లులను దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడుతున్నాడు.

మీకు 10 సంవత్సరాల పాటు తెలంగాణలో పేదవాళ్ల గురించి ఆలోచించి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ చేసిండు.

400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కారం

అధికారం లేకుండా అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకుండా 400 కిలోమీటర్లు కేసీఆర్ గారి మీద ప్రేమతో హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతాం.

కానీ మీ అందరికీ అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడు%ొ%కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ అధికారంలోకి వస్తారు.

సిర్పూర్ కాగజ్ నగర్ తో నాకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నది. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేసిన. 2009లో శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలిచింది. రాష్ట్రంలో పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరింది.

కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన.

పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబాయి, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించడం జరిగింది.

అధికారం కోసం పార్టీలు మారే అవకాశవాదుల గురించి మాట్లాడాల్సిన అవసరం, ఆలోచించాల్సిన అవసరం మనకు లేదు.

ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు.

తెలంగాణ సమాజం గురించి%ొ% తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయి.

అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో చేరడం జరిగింది.

కేసీఆర్ గారితోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు నమ్మారు.

8 మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచినా తెలంగాణకు తెచ్చింది%ొ% దక్కింది శూన్యం.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హొదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీ నోరు మెదపలేదు.కానీ లోక్ సభలో గులాబీ దండు ఉండుంటే కేంద్రంపై కొట్లాడుతుండే.సిర్పూర్ కాగజ్ నగర్ ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడు.

కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట నాకు అర్థమైంది. ఇదే విషయాన్ని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి దృష్టికి తీసుకెళ్తాను.

క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి.

బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలి.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలి.కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారు.

కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజు కుటుంబానికి రూ.5,000 సహాయం

**సత్యమేవ జయతే - వరంగల్**

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన మాచర్ల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రామన్న యువసేన సభ్యులు శనివారం అతని కుటుంబాన్ని పరామర్శించి, ఎన్ఆర్ఐ రాంరెడ్డి తరఫున రూ.5,000 ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రామన్న యువసేన అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంటే కృష్ణ, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, దిడ్డి సదానందం, ముప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కోతి సాంబరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొరిమి సతీష్, కాంగ్రెస్ నాయకులు కొలిపాక విజేందర్, మాతంగి జైపాల్, కందుకూరి విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే

## సుస్థిర పాలన,దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం...



సత్యమేవ జయతే/ నారాయణఖేడ్భారతదేశ అభివృద్ధి, సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో శనివారం శంకరంపేట బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి,నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని,రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ నిలుస్తుందని పేర్కొన్నారు. యువత బిజెపి పార్టీకి పెద్ద ఎత్తున  ఓట్లు వేసి వికసిప్ భారత్ నిర్మాణంలో పాలుపంచుకోవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్,మంగలి కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు బొగుడాల కృష్ణ.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్,రాజు పటేల్ సురేష్ ఆంజనేయులు వెంకటేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయలో గ్యాంగ్ వార్..! 8 మంది జూనియర్, 10 మంది సీనియర్ విద్యార్థులపై కేసు నమోదు




సత్యమేవ జయతే %-% వరంగల్వీళ్లు విద్యార్థులా%ౕ%? వీధి రౌడీలా..? అనే అనుమానం కలిగేలా వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రెచ్చి పోయారు%ౕ% సీనియర్ %-% విద్యార్థుల గ్యాంగ్ వార్ తో ఆ విశ్వవిద్యాలయం లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.. కేసు నమోదు చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు యూనివర్సిటీలో మళ్లీ ఘర్షణ వేయకుండా ముందస్తుగా మోహరించారు%ౕ%8 మంది జూనియర్లు, 10 మంది సీనియర్ విద్యార్థులపై కేసు నమోదు.

వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు వీధిరౌడీల్లా రెచ్చిపోయారు.. సీనియర్ %-% జూనియర్ల మధ్య చిలరేగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.. కామన్ మెస్ లో జూనియర్ విద్యార్థులు సీనియర్లకు రెస్పెక్ట్ ఇవ్వడంలేదని తన్నుకున్నారు.. ఈ ఘటన చిలికిచిలికి తీవ్ర దుమారానికి దారి తీసింది%ౕ%కామన్ మెస్ లో సీనియర్లు జూనియర్ల మధ్య ఘర్షణలో పలువు విద్యార్థులకు గాయాలవగా వారిని ఆసుపత్రికి తరలించారు.. కామన్ మెస్ లో కొంత సేపు యుద్ధ వాతావరణం నెలకొంది.

ఈ గ్యాంగ్ వార్ కామన్ మెస్ లో ఈరోజు మధ్యాహ్నం జరిగింది.. సీనియర్ విద్యార్థులకు జూనియర్ రెస్పెక్ట్ ఇవ్వకుండా కోపంగా చూస్తున్నారని నెపంతో జూనియర్లపై ఓ సీనియర్ విద్యార్థి పాల్పడ్డాడు.. ఈ క్రమంలో జూనియర్ విద్యార్థులు కూడా మేమేం తక్కువ కాదని ప్రతిదాడి చేశారు.. సీనియర్లు %-% జూనియర్ల మధ్య పరస్పర దాడులతో ఒక్కసారిగా కామన్ మెస్ రణరంగంగా మారింది.. సీనియర్లు %-% జూనియర్లు పిడుగుద్దులు గుద్దుకొని బీభత్సం సృష్టించారు..

అక్కడినుండి పారిపోవడానికి ప్రయత్నించిన కొంతమంది విద్యార్థులను వెంటపడి మరి కొట్టారు.. గర్ల్స్ హాస్టల్ కి వెళ్లే దారిలో సీనియర్లు- జూనియర్ల మధ్య ఫైటింగ్ తో తీవ్ర భయానక వాతావరణ నెలకొంది.. పరస్పరదాడులో కొంతమంది విద్యార్థులకు తీవ్ర గాయాలవగా వారిని ఆసుపత్రికి తరలించారు.. విషయం తెలుసుకున్న పోలీసులు ఈ గొడవకు కారణమైన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.. కానీ యూనివర్సిటీలో ఘర్షణ వాతావరణం మాత్రం చల్లపడలేదు.. సాయంత్రం మరోసారి ఎదురుపడ్డ ఇరువర్గాలు మళ్ళీ ఘర్షణ పడ్డారు.. కాకతీయ యూనివర్సిటీలో ప్రస్తుతం హై టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతుంది. కేసు నమోదు చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు యూనివర్సిటీలో మళ్లీ ఘర్షణ వేయకుండా ముందస్తుగా మోహరించారు%ౕ%8 మంది జూనియర్లు, 10 మంది సీనియర్ విద్యార్థులపై కేసు నమోదు..

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



సత్యమేవ జయతే-,దుండిగల్ దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్  గ్రామం మాజీ సర్పంచ్ షామీర్పేట్ నర్సింగ్ రావు గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, అంజాద్, రామ్ గోపాల్ రెడ్డి, పి మల్లేష్, ప్రకాష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తులకు



### %-% అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే కేంద్రాన్ని రంగంలోకి దించుతాం!

### %-% మా విచక్షణాధికారాల్ని వినియోగించక తప్పదు

### %-% గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం,

### %-% జీహెచ్ఎంసీకి హైకోర్టు హెచ్చరిక

**సత్యమేవ జయతే %-% హైదరాబాద్**

హైదరాబాద్ : కోర్టు గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి, తమ ఆదేశాల అమలుకు కేం ద్రానికి ఆదేశాలు జారీచేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని రంగంలోకి దించక తప్పదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కోర్టు గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి, తమ ఆదేశాల అమలుకు కేం ద్రానికి ఆదేశాలు జారీచేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తదుపరి విచారణ నాటికి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి పరిధిలోని సర్వే నంబర్లు 51, 52, 53లో అక్రమ నిర్మాణాలు తొలగించకపోతే తీవ్రచర్యలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీని హెచ్చరించింది. మార్చి 7 నాటికి అక్రమ నిర్మాణాలను తొలగించి, స్థాయీ నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే తమ విచక్షణాధికారాన్ని ఉపయోగించకతప్పదని పేర్కొంది. గచ్చిబౌలిలోని సర్వే నంబర్లు 51, 52, 53లోని భూముల్లో నిర్మాణాలపై స్టేటస్కో ఆదేశాలు ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణాలకు అనుమతిస్తున్నారని హైకోర్టులో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది.

దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వర్చువల్గా హాజరై భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాల తొలగింపులో తమ ప్రమేయం ఉండదని తెలిపారు.

దీంతో ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదని జీహెచ్ఎంసీ అధికారులు కౌంటర్లో పేర్కొన్నారని.. పిటిషనర్ మాత్రం అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అంటున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'తాజాగా స్థాయీ నివేదిక ఇవ్వాలని పలుమార్లు ఆదేశాలిచ్చి నా అధికారులు అమలు చేయడం లేదు. అందుకే ప్రత్యక్ష హాజరుకు ఆదేశాలు ఇవ్వాల్సి వచ్చింది. జీహెచ్ఎంసీ అధికారులు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పిటిషనర్ పేర్కొంటున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. వచ్చే విచారణ తేదీ నాటికి పూర్తి గా అక్రమ నిర్మాణాలను తొలగించి.. స్థాయీ నివేది క సమర్పించాలి' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి విచారణ మార్చి 7కు వాయిదా వేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్.. కేడర్ను సిద్ధం చేస్తున్న కేటీఆర్

**సత్యమేవ జయతే %-% హైదరాబాద్**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ పార్టీ కార్యచరణను స్పీడప్ చేసింది. ఇందులో భాగంగానే నేతలు, కార్యకర్తలకు మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. ఇవాళ(శనివారం) ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్కు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈనేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది.%-% బీసీ కులగణనపై ఆందోళనకు సిద్ధమవుతున్నబీఆర్ఎస్మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం రేపు(ఆదివారం) జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం క్షేత్రస్థాయి కార్యాచరణకు గులాబీ పార్టీ సిద్ధమవుతోంది. బీసీ కులగణన ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున కార్యచరణ ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఆందోళనకు గులాబీ పార్టీ సిద్ధమవుతోంది.











**సత్యమేవ జయతే ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్**

ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజాంబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డి గారికి మద్దతుగా కరీంనగర్ పద్మా నగర్ నుండి గీత భవన్ సర్కిల్ వరకు పట్టభద్రుల సంకల్పయాత్ర లో ముఖ్య అతిథి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునదన్ రావు గారు కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి గారు అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ గారు గార్ల తో కలిసి పాలుగోన్నా గౌ! శ్రీ! రాజేశ్వర్ రావు దేశ్ పాండే గారు మరియు రాష్ట్ర జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు గ్రాడ్యుయేట్ మేధావులు పాలుగోన్నారు

సత్యమేవ జయతే



# ఎకొల్లూరు టుబి హెచ్ కే లో అన్ని రకాల వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.





**నూతన పట్టణాన్ని తలపించేలా 2 బి హెచ్ కె కాలనీ లో వసతులు కల్పించాలి.**

**కాలనీలో 7258 కుటుంబాలకు చెందిన 30 వేల జనాభా.**

**సత్యమేవ జయతే -పటాన్చెరువు** కొల్లూరు టు బి హెచ్ కె లో అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెల్లాపూర్ మున్సిపాలిటీ, ఆర్ సి పురం మండలం పరిధిలోని కొల్లూరు టు బి హెచ్ కె కాలనీలో, కాలనీ ప్రజలు, జి హెచ్ ఎమ్ సిఅధికారులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ఇప్పటివరకు 7258 కుటుంబాలకు చెందిన సుమారు 30 వేలకు పైగా జనాభా నివసిస్తున్నట్లు తెలిపారు. ఇంకో 30 వేల మంది జనాభా కాలనీకి వచ్చే అవకాశం ఉందన్నారు. కాలనీలో పట్టణాన్ని తలపించేలా అన్ని రకాల వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, తాగునీటి వసతి, మురుగునీటి పారుదల వ్యవస్థ,లిఫ్ట్ మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు,బస్సు సౌకర్యం, టెలి కమ్యూనికేషన్స్ సౌకర్యం, రేషన్ దుకాణం, పోలీస్ సెక్యూరిటీ తదితర అన్ని రకాల సౌకర్యాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

కొల్లూరు ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఈ సందర్భంగా చర్చించారు. కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో మరింత ఎక్కువ మంది ప్రజలు స్థిరపడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రస్తుత అవసరాలకు సరిపోవని ఈ నేపథ్యంలో గ్రామానికి మానవీయమైన మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలు గురించి వచ్చిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కాలనీలో నివసించే కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక విద్య అనేది చాలా కీలకమైనదని, దీని ఇందుకోసం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉన్నత పాఠశాల కూడా ఏర్పాటు చేయాలని సూచించారు . కాలనీలో అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జనాభా సంఖ్య కనుగుణంగా ఆశా కార్యకర్తలను, ఏఎన్ఎం లను సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. టు బిహెచ్కె కాలనీలో తాగునీటి వసతి మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాలనీ లోని ప్రతి నివాస గృహానికి తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న తాగునీటి వసతి వ్యవస్థకు అదనంగా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాలనీలోని వివిధ టవర్లలో లిఫ్ట్ వ్యవస్థలు మరమ్మత్తులకు చేపట్టాలన్నారు. లిఫ్ట్ లలో సమస్య తెలిసేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు.పెద్ద మొత్తంలో కొల్లూరు టు బిహెచ్కె లో ప్రజలు నివసించే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుపై ఇంజనీర్లు దృష్టి సారించాల్సి నా అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే నిధులు మంజూరయ్యాయి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాలనీలోని ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎక్కువగా రాకపోకలు సాగించే విధంగా అవసరమైన రూట్లో బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. కాలనీ ప్రజలకు మెరుగైన టెలికమ్యూనికేషన్స్ సేవలు అందించేలా ప్రభుత్వ ప్రైవేటు రంగాల ద్వారా సెల్ టవర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేలా బిఎస్ఎన్ఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని. కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ అధికారులకు సూచించారు. కాలనీ ప్రజలకు అందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వారికి ప్రతి నెల రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు సరఫరా చేసే విధంగా కుటుంబాల సంఖ్య జనాభా సంఖ్య ఆధారంగా ఎన్ని రేషన్ దుకాణాలు అవసరము ఆయన అన్ని రేషన్ దుకాణాలు ఏర్పాటయ్యాలా చూడాలని కాలనీలో నివసించే వారికే నూతన రేషన్ డీలర్ షిప్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలనీవాసులకు రక్షణ కల్పించడం కోసం పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు ఏర్పాటు చేశారు రాత్రి సమయాలలో దొంగతనాలు జరగకుండా నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ జరిగేలా అవసరమైన పోలీస్ సిబ్బంది నియమించాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. కాలనీలో లో వోల్టేజ్ సమస్యలు ఎత్తకుండా అవసరమైన పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో అధికారులకు కలెక్టర్ సూచించారు. జిహెచ్ఎంసి రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ ప్రజల సమస్యలను సత్వారం పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. శాఖల మధ్య సంబంధాలు సజావుగా ఉండాలని అప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అభివృద్ధి పనుల నిర్మాణం కోసం త్వరత గతన నిధులు మంజూర ఎలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జి హెచ్ ఎం సి అధికారులు, సంబంధిత అధికారులు, కాలనీ ప్రజలు ఆయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడి పిల్లల గొంతు తడిచేదెలా

**తాగునీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**-ఎండలు పెరుగుతుండటంతో నానాటికీ తీవ్రమవుతున్న సమస్య**

**-రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలల్లో ఇదే దుస్థితి**


**-విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చిన డీఈఓలు**

**-6 వేల స్కూళ్లకు 'మిషన్ భగీరథ'దూరంలి**

**-4,500 పాఠశాలల్లో ట్యాంకుల నిర్వహణ లోపం**

**-10 వేల స్కూళ్లల్లో ఇళ్ల నుంచే నీళ్లు తెచ్చుకుంటున్న వైనంలి**







**సత్యమేవ జయతే -తెలంగాణ**

-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో 450 ప్రభుత్వ స్కూళ్లకు తాగునీటి సరఫరా లేదు. 1,000కి పైగా స్కూళ్లలో స్థానికులు అరకొరగా కుండల్లో, క్యాన్లలో నీళ్లు అందిస్తున్నారు. మొదటి గంటలోనే ఇవి ఖాళీ.-మధ్యాహ్నం వేళ విద్యార్థులు మంచినీటి కోసం అల్లాడేపరిస్థితి ఉంది ప్రభుత్వ పాఠశాలల్లో ఇతర సౌకర్యాల మాట అటుంచితే వందలాది స్కూళ్లలో కనీసం తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు(ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతుండటంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. దాహం తీర్చుకునేందుకు పిల్లలు దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల విద్యాశాఖ జరిపిన సమీక్షలో దాదాపుగా అన్ని జిల్లాల డీఈవోలు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు-మధ్యాహ్న భోజన సమయంలోనూ తాగునీరు అందుబాటులో లేని పరిస్థితి ఉంటోందని ఎంఈవోలు వివరిస్తున్నారు. స్కూళ్ళలో నీటి ట్యాంకుల నిర్వహణ సరిగా లేకపోవడం, గత ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథ మంచినీటి సరఫరా లేకపోవడం, అనేకచోట్ల విద్యుత్ కోతల కారణంగా ఓవర్ హెడ్ ట్యాంకులు నిండకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోందిరాష్ట్రవ్యాప్తంగా 26 వేల ప్రభుత్వ స్కూళ్లుండగా.. ప్రభుత్వానికి అందిన వివరాల ప్రకారం దాదాపు 6 వేల స్కూళ్ళకు భగీరథ నీరు సరఫరా అవ్వడం లేదు. 10 వేల స్కూళ్ళల్లో విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్ళే తాగుతున్నారు. దాదాపు 4500 స్కూళ్ళల్లో నీళ్ళ ట్యాంకులు మరమ్మతుకు నోచుకోకపోవడం లేదా, నిర్వహణ లోపం వల్ల విద్యార్థులకు మంచి నీటి కొరత ఉందిలి

-దాదాపు అన్నిచోట్లా అదే దుస్థితిఆదిలాబాద్ జిల్లాలోని పలు స్కూళ్ళలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేదు. మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు నీటి కోసం విద్యార్థులు ఎగబడే పరిస్థితి ఉంది. అంతమంది విద్యార్థులకు వాటర్ క్యాన్లలో నీళ్ల తేవడం సాధ్యం కావడం లేదని అక్కడి డీఈవో ఉన్నతాధికారులకు తెలిపారుకరీంనగర్ జిల్లాలోని 600 స్కూళ్ళకు మిషన్ భగీరథ నీటి సరఫరా లేదు. తాగునీటి కోసం ప్రధానోపాధ్యాయులు.. స్థానిక నేతలను ఆశ్రయిస్తున్నారు. కొన్నిచోట్ల స్థానికులు నీళ్ళు అందిస్తున్నారు. 800 ప్రభుత్వ స్కూళ్ళల్లో మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత చేతులు కడుక్కునే నీళ్ళు కూడా పొదుపుగా వాడాల్సిన పరిస్థితి ఉంది-నిజామాబాద్లో పలు హాస్టళ్ళు, స్కూళ్ళల్లో నీటి నిల్వకు అవసరమైన వాటర్ ట్యాంకులు లేవు. దీంతో అప్పటికప్పుడు క్యాన్లలో నీళ్ళు తెప్పిస్తున్నారు. ఇవి మొదటి గంటలోనే అయిపోతున్నాయి-వరంగల్ జిల్లాలో 1500 స్కూళ్ళలో విద్యార్థులు ఇళ్ళ నుంచే నీళ్ళు తెచ్చుకుంటున్నారు. తెచ్చుకోని తోటి విద్యార్థులు దాహం అవుతోందని అన్నా.. సందేహిస్తూనే ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటోంది. పలువురు హెచ్ఎంలు ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళారు- ఉమ్మడి ఖమ్మం జిల్లా మారుమూల పల్లెల్లోని 820 పాఠశాలల్లో తాగునీటి సరఫరా అరకొరగా ఉంది. దీంతో విద్యార్థులు మధ్యలోనే స్కూళ్ళ నుంచి ఇంటికెళ్తున్నారు. మహబూబ్నగర్ జిల్లాలో 600 స్కూళ్ళలో నీటి ట్యాంకుల నిర్వహణ సరిగా లేకపోవడంతో విద్యార్థులు దాహార్తితో అల్లాడుతున్నారు-ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెరుగుతున్న ఎండలతో పాటు స్కూళ్లలో మంచినీటి సమస్య తీవ్రమవుతుండటంతో విద్యాశాఖ అప్రమత్తమైంది. పాఠశాలల నుంచి సమగ్ర వివరాలు తెప్పించుకునే పనిలో ఉంది. టెన్త్ పరీక్షలు దగ్గర పడుతున్న దృష్ట్యా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తుండటంతో నీటి కొరత వేధిస్తోందని విద్యాశాఖ అధికారులు గుర్తించారు

తక్షణ చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రత్యేక బడ్జెట్ విడుదల కోసం ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఈలోగా స్థానిక ప్రజాప్రతినిధులు, అలా వీలు కాకపోతే హెచ్ఎంలు అవసరమైన తాగు నీటిని తెప్పించాలని, ఇందుకు సంబంధించిన బిల్లులను చెల్లిస్తామని డీఈవోలకు తెలిపారు. ఎంఈవోలు స్కూళ్ళలో నీటి సమస్యపై దృష్టి పెట్టాలని ఆదేశించారులి

## నాలుగో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేడు పర్యటన వివరాలు



**సత్యమేవ జయతే -వికారాబాద్**

ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ.శ్రీ. గడ్డం ప్రసాద్ కుమార్ గారి పర్యటన వివరాలు.

☞ 09:30AM - హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నుండి బయలుదేరుతారు.

☞ 10:00 AM- ఎర్రగడ్డ లోని %+ూ% గార్మెంట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 11:00 AM పరిగి నియోజకవర్గం మహ్మదాబాద్ లో మాజీ మంత్రి స్వర్గీయ శ్రీ కమతం రాంరెడ్డి గారి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 01:00 %PM%- మోమిన్పేట్ మండల కేంద్రంలోని కృష్ణ మూర్తి గుప్తా గారి గృహంలో జరగబోయే శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 02:00PM- మర్పల్లి మండలం నర్సాపూర్ లో కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 02:15 PM- మర్పల్లి మండలం నర్సాపూర్ దర్గాలో జరగబోయే న్యాద్ ( కందురు ) కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 03:00 PM తాండూర్ నియోజకవర్గం జిన్గుర్తిలోని ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, సాందీపని గురుకులం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 03:30 PM - తాండూర్ పట్టణం సౌకార్ పేట్ లోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియం లో జరగబోయే వివాహం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 04:00 PM- తాండూర్ నియోజకవర్గం కరణ్ కోట్ లో బోయ అశోక్ గారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

☞ 07:30 PM - వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్లో జరగబోయే విందు కార్యక్రమంలో పాల్గొంటారు.

☞ 08:00 PM- మోమిన్ పేట్ మండలం టేకులపల్లి గ్రామంలో జరగబోయే క్రిస్టియన్ జాతర కార్యక్రమంలో పాల్గొంటారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ 12 వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి గారికి శాలువతో సత్కరించిన 12 వ వార్డు సేవాలాల్ యూత్ సభ్యులు



సత్యమేవ జయతే- సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ 12 వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి గారికి శాలువతో సత్కరించిన 12 వ వార్డు సేవాలాల్ యూత్ సభ్యుల కౌన్సిలర్ గా 5 సం||రాలు తన వంతు సేవలందిస్తూ వార్డులో ఎప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలపై సకాలంలో స్పందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ మరెన్నో అద్భుత కార్యక్రమాలతో మరెన్నో విజయాలు సాధించాలని మళ్లీ మా కాలనీకి కౌన్సిలర్ గా రావాలని సేవాలాల్ యూత్ సభ్యులు కోరారు.

## నర్సాపూర్ పట్టణంలో గల ముత్తూట్ మినీ ఫైనాన్షియస్ ఆఫీస్ లో ఖాతాలను మోసం చేసిన మేనేజర్

సత్యమేవ జయతే -నర్సాపూర్నర్సాపూర్ నందు ముత్తూట్ మినీ ఫైనాన్స్ ఆఫీస్ తేదీ 310 2024 నాడు ప్రారంభించి ఆఫీస్ నందు ఫైనాన్స్ కార్యక్రమాలు ప్రారంభించారు ఇట్టి ఫైనాన్స్ షేర్ ఆఫీస్ లో మేనేజర్ గా పనిచేసే గుండా రాజు తండ్రి గుండె చంద్రయ్య గ్రామం పెద్ద గొట్టిముక్కల మండలం శివంపేట వారికి పరిచయం ఉన్నటువంటి గుండె సురేష్, గుండా ఆకాష్, మరియు ప్రవీణ్ ల తో కలిసి నకిలీ బంగారం మరియు బంగారు తునకంలో తారుమారు చేసి అక్షరాల 7,10,356 రూపాయలను బ్యాంకు యాజమాన్యానికి మోసం చేసి తప్పించుకున్న విషయమే ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ రీజనల్ మేనేజర్ అగు ముప్పాల రాజు ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై అగు బి లింగం పైన తెలిపిన నలుగురిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## కేజ్రీవాల్‌పై గెలిచిన ప్రవేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఎవరు?..!



సత్యమేవ జయతే –న్యూఢిల్లీ
డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు.

ఆయనపై బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ వర్మ విజయం సాధించారు.

న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ మొత్తం 14 రౌండ్ల లెక్కింపు పూర్తయ్యే సరికి 4,089 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

ప్రవేశ్ దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ మూడో స్థానంలో నిలిచారు.

మొత్తం 14 రౌండ్లపాటు సాగిన లెక్కింపులో బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ సాహిబ్ సింగ్ 30,088 ఓట్లు సాధించి 4,089 కేజ్రీవాల్‌పై ఆధిక్యం సాధించారు.

కేజ్రీవాల్ మొత్తం 25,999 ఓట్లు సాధించారు.

కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు వచ్చాయి.

మాజీ సీఎం కుమారుడిగా వచ్చి..

కేజ్రీవాల్‌పై విజయం సాధించిన ప్రవేశ్ వర్మ పూర్తి పేరు ప్రవేశ్ సాహిబ్ సింగ్.

ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ 1996 నుంచి 1998 మధ్య దిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేశారు.

మదన్‌లాల్ ఖురానా తరువాత సుమారు రెండున్నరేళ్లు దిల్లీ సీఎంగా పనిచేసిన ఆయన అనంతరం 1999లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు.

వాజపేయీ ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు.
,భారీ మెజార్టీల నేతగా పేరు...
సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన ప్రవేశ్ దిల్లీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ 2013లో దిల్లీలోని మహరోలీ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.
అనంతరం 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో ఆయన పశ్చిమ దిల్లీ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి విజయం సాధించారు.
2014లో 2 లక్షల 68 ఓట్ల తేడాతో గెలిచిన ప్రవేశ్ 2019లో 5 లక్షల 78 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో భారీ మెజారిటీలు సాధించే నేతగా బీజేపీలో పేరు సంపాదించారు.
పార్లమెంటులో లోక్‌సభ సభ్యుడిగా ఉన్న కాలంలో, ప్రవేశ్ వర్మ పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు.
ఘాటైన వ్యాఖ్యలు చేయడంతో చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు ప్రవేశ్ వర్మ.
వివాదాస్పద వ్యాఖ్యలపై వివాదం
ప్రవేశ్ వర్మ చేసిన ఘాటైన వ్యాఖ్యల వల్ల చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2020 దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ అరవింద్ కేజ్రీవాల్‌ను "ఉగ్రవాది" అని కూడా పిలిచారు. దీనిని గమనించిన ఎన్నికల సంఘం 24 గంటల పాటు ప్రచారం చేయకుండా ఆయనపై నిషేధం విధించింది.
"పంజాబ్‌లో రిజిస్టర్ చేసిన వేలాది వాహనాలు దిల్లీలో తిరుగుతున్నాయి" అని వర్మ అన్నారు. ఆ కార్లలో ఎవరెవరు ఉన్నారు? "జనవరి 26 (గణతంత్ర దినోత్సవం) కోసం ఇక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి." అని ఇటీవలి ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ చేసిన వ్యాఖ్య చాలా వివాదాస్పదమైంది.
ఈ ప్రకటనపై అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రంగా స్పందించారు. ఇది పంజాబీలను అవమానించడమేనని, దీనికి వర్మ పంజాబీలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.
2025 ఎన్నికల సమయంలో, మహిళా ఓటర్లకు బూట్లు పంపిణీ చేశారని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం ప్రవేశ్ వర్మపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసు నమోదు చేసింది.
ఎన్నికల సంఘం అందించిన సమాచారం ప్రకారం, రజనీష్ భాస్కర్ అనే ఫిర్యాదుదారు న్యాయవాది.... ప్రవేశ్ వర్మకు సంబంధించిన రెండు వీడియోలను ఎన్నికల సంఘానికి పంపారు, దానిపై ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది.
ఇటువంటి వివాదాలు ఉన్నప్పటికీ, ప్రవేశ్ వర్మ దిల్లీ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా కొనసాగారు, ఎన్నికల ప్రచారాలలో దూకుడైన వాక్చాతుర్యానికి, బహిరంగ వ్యాఖ్యలకు పేరుగాంచారు.

## మైనర్ బాలిక చేయి పట్టుకొని 'ఐ లవ్ యూ' చెప్పిన ఆకతాయి.. రెండేళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు

ముంబై: దుఖాణానికి వెళ్తున్న 14 ఏళ్ల బాలిక చేయి పట్టుకుని 19 ఏళ్ల యువకుడు 'ఐ లవ్ యూ' అని చెప్పినందుకు పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ ఘటన ముంబైలో చోటు చేసుకుంది. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ముంబైకి చెందిన మైనర్ బాలిక తల్లి సకినాకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సెప్టెంబర్ 2019లో కేసు నమోదైంది. 14 ఏళ్ల బాలిక టీ పొడి కొనేందుకు సమీపంలోని దుకాణానికి వెళ్లింది. అనంతరం కాసేపటికి ఏడుస్తూ ఇంటికి తిరిగి వచ్చింది. తల్లి ఏం జరిగిందని బాలికను అడుగగా.. ఒక వ్యక్తి తనను సమీపంలోని భవనంలోని మొదటి అంతస్తులోకి తీసుకెళ్లి, తన చేయి పట్టుకుని 'ఐ లవ్ యూ' అని చెప్పాడని బాలిక వెల్లడించింది. బాలిక చెప్పిన వివరాలు విన్న తల్లి వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సదరు ఆకతాయిపై ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచారు. అయితే విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించలేదు. విచారణ సమయంలో బాధితురాలు, ఆమె తల్లితో సహా నలుగురు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టడంతో ప్రాసిక్యూషన్ నేరాన్ని నిర్ధారించింది. అయితే నిందితుడు మాత్రం తాను నిర్దోషినని, బాధిత బాలిక తనకు ముందు నుంచే తెలుసని, తామిద్దరూ ప్రేమించుకుంటున్నట్లు రివర్స్ డ్రామా ఆడాడు. సంఘటన జరిగిన రోజు బాలికే తనను కలిసేందుకు పిలిచిందని బొంకాడు. బాధితురాలు నిజంగానే నిందితుడితో సంబంధం పెట్టుకుని ఉంటే.. భయపడి తన తల్లితో చెప్పేది కాదని కోర్టు అనుమానం లేవనెత్తింది. అంతేకాకుండా, సంఘటన అనంతరం బాలిక తల్లి నిందితుడిని ప్రశ్నించేందుకు యత్నించగా.. అతడు ఆమెను బెదిరించినట్లు కోర్టుకు తెలిపారు. బాధితురాలు, ఆమె తల్లి చెప్పిన సాక్ష్యం ఒకదానితో ఒకటి సరిగ్గా సరిపోయాయని, సాక్ష్యాలను తారుమారు చేసే అంశాలు ఏవీ రికార్డు కాలేదని కోర్టు వాదించింది. నిందితుడితో ప్రేమ వ్యవహారంపై బాధిత బాలిక, ఆమె తల్లి ఇద్దరూ ఖండించారు. బాధితురాలు టీ పొడి తీసుకురావడానికి వెళుతున్నప్పుడు ఆమె చేతిని పట్టుకోవడం ద్వారా నిందితుడు ఆమెపై క్రిమినల్ ఫోర్స్ ప్రయోగించినట్లు నిర్ధారణ అయినట్లు కోర్టు పేర్కొంది. అనంతరం నిందితుడికి సంబంధిత సెక్షన్ల కింద రెండేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. ఈ మేరకు జులై 30న తీర్పు వెల్లడైంది.

# కాంగ్రెస్ పార్టీకి 'గాడిద గుడ్డు' ఇచ్చారు..!!





సత్యమేవ జయతే –తెలంగాణ డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకపోవడంపై తెలంగాణలోని రాజకీయ నేతలు తమదైన శైలిలో స్పందిస్తున్నారు.

బీజేపీతోపాటు బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శనపై సెటైర్లు వేస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు మిగిలిందని ఎద్దేవా చేశారు.

మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవడంతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘం అని హరీశ్ రావు సెటైర్లు వేశారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా.. ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రన మీకు ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. మీ గ్యారంటీల నిజస్వరూపం దేశ వ్యాప్తంగా బట్టబయలైందన్నారు.

ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన కాంగ్రెస్ పార్టీకి బెడిసికొట్టిందన్నారు హరీశ్ రావు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలన్నారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలన్నారు.

ఆరు గ్యారంటీలు, ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసి అప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. లేదంటే మీరు ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని రేవంత్ రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గాడిది గుడ్డే..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు. అవినీతిలో కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు. ఉచితాలతో అధికారం కౌవసం చేసుకోవచ్చని భావించే రాజకీయ పార్టీలకు ఢిల్లీ ఎన్నికలు ఓ గుణపాఠం అని అన్నారు. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చారంటూ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గాడిద గుడ్డు ఇచ్చారంటూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు గతంలో విమర్శలు చేసిన నేపథ్యంలో ఇప్పుడు వాటికి కౌంటర్లు ఇస్తున్నారు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు.

మరోవైపు, తెలంగాణ బీజేపీఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని.. ఈ ఎన్నికల ఫలితాలతో మరోసారి స్పష్టమైందన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందన్నారు. ఆప్ ప్రభుత్వం తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు.

# హైదరాబాద్ నగరంలో మీర్ ఆలం చెరువుపై నిర్మించే బ్రిడ్జిని అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి,



హైదరాబాద్ నగరంలో మీర్ ఆలం చెరువుపై నిర్మించే బ్రిడ్జిని అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి చుట్టుపక్కల ప్రాంతాలను ఆకర్షణీయంగా మార్చాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు.

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపడుతున్న పలు ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమీక్షించారు.

- మీర్ ఆలం చెరువుపై 2.4 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం కోసం మూడు ప్రతిపాదనలను అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. 90 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయడంతో పాటు 30 నెలల్లోగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ అంశాలపై రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో మరోసారి సమీక్షకు రావాలని చెప్పారు.

- ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు గారు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ గారు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి గారు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైపర్: రూ. 3,767 కోట్లు ఖర్చు చేసిన తర్వాత ఈ ప్రాజెక్టును నాసా ఎందుకు నిలిపివేసింది?



చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గర నీరు, మంచు ఉనికిని నిర్ధరించడానికి వైపర్ అనే ప్రాజెక్టును చేపడుతున్నట్లు నాసా 2021లో ప్రకటించింది. అందులో భాగంగా చంద్రుని పైకి రోవర్‌ను పంపనున్నట్లు తెలిపింది. అయితే, ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఈ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు నిలిపివేశారు. ఈ ప్రాజెక్టు కోసం దాదాపు రూ. 3,767 కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత నాసా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా తయారు చేసిన రోవర్‌ను ఏదైనా స్పేస్ ఏజెన్సీలకు ఇవ్వడం లేదా భవిష్యత్తు ప్రాజెక్ట్‌ల కోసం వినియోగించాలని నాసా యోచిస్తోంది. వైపర్ (వొలటైల్స్ ఇన్వెస్టిగేటింగ్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్ రోవర్) ప్రాజెక్ట్ ప్రకటించినప్పుడు అది ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఎందుకంటే చంద్రునిపై నీటి ఉనికిని నిర్ధరించడం భవిష్యత్తులో చంద్రునిపై అన్వేషణ, మానవ నివాస ప్రయత్నాలకు ఉపయోగపడవచ్చు. "చంద్రునిపై మంచు జాడలు ఎక్కడ ఉన్నాయి? ఎన్ని అడుగుల లోతులో నిరు ఉంది? వంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి వైపర్ రోవర్ సహాయం చేస్తుంది" అని నాసా గతంలో చెప్పింది. చంద్రుని మీద ఉన్న నోబిల్ క్రేటర్ అనే ప్రాంతంలో వైపర్ రోవర్‌ను దింపాలని నాసా ప్లాన్ చేసింది. నోబిల్ క్రేటర్ సుమారు 79.27 కిలోమీటర్ల వ్యాసం కలిగిన బిలం. ఈ ప్రాంతం ఎల్లప్పుడూ సూర్యకాంతి లేకుండా చీకటిలోనే ఉంటుంది. చంద్రుని దక్షిణ ధ్రువం సమీపంలో ఇలాంటి మరికొన్ని క్రేటర్స్ ఉన్నాయి. ఈ ప్రాంతాలలో బిలియన్ల టన్నుల మంచు ఘనీభవించిందని, వాటిపై సూర్యరశ్మి పడలేదని, ఉష్ణోగ్రత -223 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉండవచ్చని చంద్రునిపై మునుపటి అధ్యయనాలు సూచిస్తున్నాయి. చంద్రునిపైన ఈ ప్రాంతాలు ఎప్పుడూ చీకటిలో ఉండటంతో పెద్ద మొత్తంలో మంచుతో కప్పి ఉంటాయి. అటువంటి ప్రాంతాల్లో రోవర్‌ను ల్యాండింగ్ చేయడం, దానితో పరిశోధించడం సవాలు. విపరీతమైన చలి, వేడిని తట్టుకునేలా వైపర్ రోవర్‌ను రూపొందించారు. హెడ్ లైట్లతో నాసా తయారు చేసిన తొలి రోవర్ కూడా ఇదే. ఈ రోవర్ కోసం అమెరికా ప్రభుత్వం రూ. 3,625.18 కోట్లు కేటాయించింది. 2021లో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. 2023 చివరి నాటికి చంద్రుడిపై రోవర్‌ను దింపాలని నాసా ప్లాన్ చేసింది. అయితే, రోవర్, ల్యాండర్ తయారీలో జాప్యం కారణంగా ప్రాజెక్ట్ సెప్టెంబర్ 2025 నాటికి పూర్తయ్యేలా ఉంది. దీంతో దీనికి అదనంగా మరో రూ. 1,473.52 కోట్లు అవసరం. ఓ వైపు ఆలస్యం, మరోవైపు పెరిగిన బడ్జెట్‌ను కారణంగా చూపుతూ ఈ ప్రాజెక్ట్‌ను నిలిపివేస్తున్నట్లు నాసా కొన్ని రోజుల క్రితం ప్రకటించింది. "ఇది చాలా కష్టమైన నిర్ణయం, అనిశ్చిత ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాం" అని నాసా సైన్స్ ప్రోగ్రామ్ డైరెక్టరేట్ అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్ నికోలా ఫాక్స్ అన్నారు.
పంపిన డేటా ద్వారా చంద్రుడి ఉపరితలంపై హైడ్రాక్సిల్ రూపంలో నీరు ఉన్నట్లు నాసా నిర్ధరించింది.' చంద్రయాన్-1 డేటాతో'నాసా వైపర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయడం, ప్రాజెక్టులో భారత ప్రమేయం గురించి బీబీసీతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టీవీ వెంకటేశ్వరన్ మాట్లాడారు." సాధారణంగా నీరు అంటే హైడ్రోజన్ డయాక్సైడ్ ($H_2O$). కానీ హైడ్రాక్సిల్ (OH) అని పిలిచే మరొక రకం కూడా ఉంది. చంద్రుని ఉపరితలంపై ఈ హైడ్రాక్సిల్ అణువుల ఉనికిని చంద్రయాన్ 1 గుర్తించింది" అని వెంకటేశ్వరన్ చెప్పారు. చంద్రయాన్-1ను 2008 అక్టోబర్‌లో భారత్ ప్రయోగించింది. నాసా మూన్ మినరాలజీ మ్యాపర్-M3 కూడా దానితో ప్రయాణించింది. 2009 సెప్టెంబర్ 25న ఈ పరికరం అందించిన డేటాతో చంద్రుని ఉపరితలంపై హైడ్రాక్సిల్ రూపంలో నీటి ఉనికిని నాసా నిర్ధారించింది. చంద్రుడిపైకి నీరు ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. "ఉల్కలు మంచు రూపంలో ఉంటాయి. ఈ ఉల్కలు, రాళ్లు చంద్రుడిని ఢీకొంటూ ఉంటాయి. దీంతో చంద్రుడి ఉపరితలం పైన క్రేటర్స్ ఏర్పడతాయి. ఈ క్రేటర్స్ ఎక్కువగా చీకటిగా ఉంటాయి. కాబట్టి అక్కడ వేడి ఉండదు, వాటిలోకి చేరిన మంచు కరగదు" అని అన్నారు. అయితే, ఉల్కలు ఎలా గడ్డకట్టాయి అనేదానికి ఇప్పటికీ సరైన వివరణ లేదని ప్రొఫెసర్ టీవీ వెంకటేశ్వరన్ కూడా చెప్పారు. వైపర్ ప్రాజెక్టు విజయవంతమైతే భూమిలోకి నీరు ఎలా వచ్చిందన్న ప్రశ్నకు సమాధానం దొరికి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.'చంద్రునిపై లభించే హైడ్రాక్సిల్‌ను ఆక్సిజన్, హైడ్రోజన్‌గా విభజించే అవకాశం ఉందా అనేది పరిశోధించాలనే లక్ష్యంతో నాసా ఈ ప్రాజెక్టును చేపట్టింది. హైడ్రాక్సిల్ ఆక్సిజన్, హైడ్రోజన్‌లుగా విడగొట్టొచ్చు. అలా ఉత్పత్తి అయిన హైడ్రోజన్‌ను క్రయోజెనిక్ రాకెట్ ఇంధనంగా ఉపయోగించవచ్చు. చంద్రునిపై అంతరిక్ష వాహనాలకు ఇంధనంగా వినియోగించవచ్చు. ఇది అంతరిక్ష ప్రయాణ ఖర్చునూ తగ్గిస్తుంది.
"నాసా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇపుడు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నాసా కోరిన నిధుల కంటే అమెరికా ప్రభుత్వం అందించే నిధులు 8.5 శాతం తక్కువ" అని ప్రొఫెసర్ వెంకటేశ్వరన్ తెలిపారు. ఈ

# మీ కారు బాగా మైలేజీ ఇవ్వాలంటే ఈ చిన్న టెక్నిక్‌ను ఉపయోగించండి..



రోడ్డుపై కారులో ప్రయాణించినప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర వేచి ఉండడం సాధారణమే. ట్రాఫిక్ క్లియర్ అయ్యి మిగిలిన వాహనాలు వెళ్లే వరకూ అక్కడే ఉండాలి. ఆ సమయంలో ఇంజిన్ ఆఫ్ చేయడం చాలా ఉత్తమం. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గడంతో పాటు స్టార్టర్, బ్యాటరీని జీవిత కాలాన్నీ కాపాడుకోనే అవకాశం ఉంటుంది. ఆధునిక జీవనశైలి, అవసరాలలో భాగంగా కారు వినియోగం అనేది ఇప్పుడు చాలామందికి తప్పనిసరిగా మారింది. గతంలో ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండే కార్లు నేడు సామాన్య, మధ్యతరగతి వారికీ అందుబాటులో వచ్చాయి. కార్ల కొనడంతో పాటు వాటి సక్రమంగా నిర్వహించడం చాలా అవసరం. ముఖ్యంగా ఇంధనాన్ని ఆదా చేయడానికి చర్యలు తీసుకోవాలి. రోడ్డుపై కారులో ప్రయాణించినప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర వేచి ఉండడం సాధారణమే. ట్రాఫిక్ క్లియర్ అయ్యి మిగిలిన వాహనాలు వెళ్లే వరకూ అక్కడే ఉండాలి. ఆ సమయంలో ఇంజిన్ ఆఫ్ చేయడం చాలా ఉత్తమం. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గడంతో పాటు స్టార్టర్, బ్యాటరీని జీవిత కాలాన్నీ కాపాడుకోనే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఇంధన ధరలు ఎక్కువగా ఉండడంతో కారు నిర్వహణ ఆర్థిక భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇంధనం ఆదా అనేది చాలా అవసరం. ప్రయాణంలో మీరు జాగ్రత్తగా, నిర్ణీత వేగంలో వెళితే మైలేజీ బాగా ఉంటుంది. దానితో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ఇంజిన్‌ను ఆఫ్ చేయడం చాలా అవసరం. ఈ విషయాన్ని కార్ల తయారీ సంస్థలు కూడా గుర్తించాయి. ఆధునిక కార్లలో స్టార్ట్/స్టాప్ సిస్టమ్ ను అందుబాటులో తీసుకువచ్చాయి. దీని ద్వారా కార్ల యజమానులకు ఎంతో మేలు జరుగుతుంది. ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ లో వాహనం ఆగినప్పుడల్లా ఇంజిన్‌ను ఆపివేస్తుంది. డ్రైవర్ బ్రేక్‌ను వదిలిన వెంటనే మళ్లీ ఇంజిన్ స్టార్ట్ అవుతుంది. సెంట్రల్ కన్సోల్ లేదా డ్యాష్‌బోర్డ్‌లో ఒక బటన్ ఉంటుంది. ఇది డ్రైవర్ ఆదేశాల అనుగుణంగా సిస్టమ్ ను పనిచేసేలా చేస్తుంది. డ్రైవింగ్ చేసే విధానం, యాక్టివేషన్ అనేవి ఇంధనం ఆదా చేయడానికి చాలా కీలకం. ముఖ్యంగా పట్టణాల్లో ట్రాఫిక్ జామ్ లు ఎక్కువగా ఉంటాయి. ఆ సమయంలో స్టార్ట్/స్టాప్ సిస్టమ్ చాలా ఉపయోగంగా ఉంటుంది. దీని వల్ల దాదాపు పదిశాతం ఇంధనాన్ని ఆదా చేయవచ్చు. ఈ సిస్టమ్ తో మరో ప్రయోజనం ఏమిటంటే ఇది ఉద్గారాలను కూడా తగ్గిస్తుంది. స్టార్ట్/స్టాప్ సిస్టమ్‌లో ఎలక్ట్రికల్ స్టార్టర్ శక్తివంతంగా పని చేస్తుంది.

కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్టార్ట్/స్టాప్ సిస్టమ్ యాక్టివ్‌గా ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉన్న సమయంలో హీట్ కోసం, అలాగే ఎండ బాగా ఎక్కువగా ఉన్నప్పుడు ఏసీ పనిచేయాలంటే ఇంజిన్ ఆగకూడదు. అలాంటి సమయాలలో స్టార్ట్/స్టాప్ సిస్టమ్ ను యాక్టివేట్ రాకుండా చూసుకోవచ్చు..స్టార్ట్/స్టాప్ లేని పాత టెక్నాలజీ వాహనాన్ని ఉపయోగించేవారు ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ఆగినప్పుడు మాన్యువల్ గా ఇంజిన్ ను ఆఫ్ చేయాలి. సాధారణంగా పాత టెక్నాలజీ ఇంజిన్ గంటకు లీటర్ ఇంధనాన్ని వినియోగిస్తుంది. దాదాపు 20 సెకన్ల కన్నా ఎక్కువ సేపు వాహనాన్ని నిలుపుదల చేయాల్సి వస్తే ఇంజిన్‌ను ఆఫ్ చేయాలి. ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్‌లో ఆగిపోయిన ప్రతిసారీ ఇంజిన్‌ను ఆపివేస్తే ఇంధనాన్ని ఆదా చేయగలరు. అయితే స్టార్ట్/స్టాప్ లేని వాహనాలను కొన్ని సెకన్ల పాటు కాకుండా, కొన్ని నిమిషాల పాటు ఆగిన సమయంలోనే ఇంజిన్‌ను ఆఫ్ చేయడం ఉత్తమం.

# వ్యాపారం

## ఆయుష్మాన్ భారత్ కార్డ్ ఉపయోగించకపోతే గడువు ముగుస్తుందా? నిబంధనలు ఏంటి?




దేశంలోని పౌరుల కోసం భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇందులో వివిధ వ్యక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలు అమలు చేస్తుంది. ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం ఒక ముఖ్యమైన భాగం.పథకాల్లో భాగంగా పీఎం జన ఆరోగ్య యోజన లేదా ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ యోజన కూడా ఉంది. దీనిని ప్రభుత్వం 2018 సంవత్సరంలో ప్రారంభించింది..%దేశంలోని పౌరుల కోసం భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇందులో వివిధ వ్యక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలు అమలు చేస్తుంది. ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం ఒక ముఖ్యమైన భాగం. పథకాల్లో భాగంగా పీఎం జన ఆరోగ్య యోజన లేదా ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ యోజన కూడా ఉంది. దీనిని ప్రభుత్వం 2018 సంవత్సరంలో ప్రారంభించింది. ఈ పథకం కింద లబ్ధిదారుని కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించబడుతుంది. ఇందులో క్యాష్‌లెస్, పేపర్‌లెస్ ట్రీట్‌మెంట్ సౌకర్యం ఉంది.

దేశంలోని పౌరుల కోసం భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇందులో వివిధ వ్యక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలు అమలు చేస్తుంది. ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం ఒక ముఖ్యమైన భాగం. పథకాల్లో భాగంగా పీఎం జన ఆరోగ్య యోజన లేదా ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ యోజన కూడా ఉంది. దీనిని ప్రభుత్వం 2018 సంవత్సరంలో ప్రారంభించింది. ఈ పథకం కింద లబ్ధిదారుని కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించబడుతుంది. ఇందులో క్యాష్‌లెస్, పేపర్‌లెస్ ట్రీట్‌మెంట్ సౌకర్యం ఉంది.ఈ భారత ప్రభుత్వ పథకం ప్రయోజనాలను పొందేందుకు నిర్దిష్ట అర్హత ప్రమాణాలను నెరవేర్చడం అవసరం. ఆయుష్మాన్ కార్డును ఏడాది పాటు ఉపయోగించకపోతే గడువు ముగిసిపోతుందా అనే ప్రశ్న ఈ పథకం లబ్ధిదారుల మదిలో తరచుగా తలెత్తుతుంది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుందాం.

ఈ భారత ప్రభుత్వ పథకం ప్రయోజనాలను పొందేందుకు నిర్దిష్ట అర్హత ప్రమాణాలను నెరవేర్చడం అవసరం. ఆయుష్మాన్ కార్డును ఏడాది పాటు ఉపయోగించకపోతే గడువు ముగిసిపోతుందా అనే ప్రశ్న ఈ పథకం లబ్ధిదారుల మదిలో తరచుగా తలెత్తుతుంది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుందాం.ఆయుష్మాన్ భారత్ పథకం కింద లబ్ధిదారులందరికీ ఆయుష్మాన్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్డును ఉపయోగించడం ద్వారా సుమారు 30 వేల ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స సౌకర్యం పొందవచ్చు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి.

ఆయుష్మాన్ భారత్ పథకం కింద లబ్ధిదారులందరికీ ఆయుష్మాన్ కార్డులు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్డును ఉపయోగించడం ద్వారా సుమారు 30 వేల ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స సౌకర్యం పొందవచ్చు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి.ఏ లబ్ధిదారుడైనా ఆయుష్మాన్ కార్డు ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు. ఆయుష్మాన్ కార్డ్ యోజనను పొందుతున్న లబ్ధిదారులకు యోజనకు సంబంధించి కొన్ని సందేహాలు ఉన్నాయి. ఆయుష్మాన్ కార్డు ఉపయోగించకపోతే గడువు ముగిసిపోతుందా అనేది వారిలో ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఈ ఆయుష్మాన్ కార్డ్ 1 సంవత్సరం తర్వాత స్వయంచాలకంగా పునరుద్ధరించబడుతుంది. అంటే ఏడాది పాటు కంటిన్యూగా వాడకపోయినా గడువు తీరదు. మీకు కావలసినప్పుడు మీరు దాన్ని మళ్లీ పొందవచ్చు.

# పాకిస్థాన్‌తో తలపడే భారత జట్టు ఇదే.. కీలక మార్పులతో బరిలోకి.. ఆ వ్యూహం కలిసొచ్చేనా?




టీ20 క్రికెట్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు మొత్తం 12 సార్లు తలపడ్డాయి. ఈ సమయంలో పాకిస్థాన్ జట్టు కేవలం 3 సార్లు మాత్రమే గెలిచింది. టీమిండియా 9 సార్లు గెలిచింది. ఈ క్రమంలో ఈసారి కూడా టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. 2024: టీ20 ప్రపంచ కప్ హై-వోల్టేజ్ యుద్ధానికి వేదిక సిద్ధమైంది. ఆదివారం న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియం వేదికగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో 19వ మ్యాచ్‌లో సంప్రదాయ ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ప్రపంచం మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఈ మ్యాచ్ కోసం టీమ్ ఇండియా బలమైన ప్లేయింగ్ ఎలెవన్‌తో బరిలోకి దిగనుంది.ముఖ్యంగా ఈసారి కూడా నలుగురు ఆల్ రౌండర్లతో భారత జట్టు బరిలోకి దిగే అవకాశం ఉంది. ఎందుకంటే, ఇదే మైదానంలో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్లు.. ఈ కంపోజిషన్‌తో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఏర్పాటు చేస్తుంది.టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో నలుగురు ఆల్‌రౌండర్లు ఉన్నందున, ఏడుగురు బౌలర్లను కెప్టెన్ రోహిత్ శర్మ ఎంపిక చేసే అవకాశం ఉంది. అంటే జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ పేసర్లుగా బరిలోకి దిగడం ఖాయం.హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలను టీమిండియాలో అదనపు పేసర్లుగా ఉపయోగించుకోవచ్చు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ కూడా స్పిన్నర్లుగా ఎంపికయ్యారు. తద్వారా ఏడుగురు బౌలర్లతో టీమ్ ఇండియా వ్యూహం రచించే అవకాశం ఉంది.

### ఓపెనర్స్ ఎవరు?

ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. అందుకే, పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లోనూ ఇదే జోడి చెలరేగనుంది. రిషబ్ పంత్ మూడో స్థానంలో ఆడటం ఖాయమని తెలుస్తోంది.

సూర్యకుమార్ యాదవ్ నాలుగో నంబర్‌లో బ్యాటింగ్ చేయగా, శివమ్ దూబే ఐదో నంబర్‌లో ఫీల్డింగ్ చేయనున్నారు. అలాగే హార్దిక్ పాండ్యా ఆరో స్థానంలో ఆడితే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఫినిషర్ పాత్రల్లో కనిపిస్తారు. దీని ప్రకారం, టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో ఓసారి చూద్దాం..

రోహిత్ శర్మ
విరాట్ కోహ్లీ
రిషబ్ పంత్ (వికెట్ కీపర్)
సూర్యకుమార్ యాదవ్
శివమ్ దూబే
హార్దిక్ పాండ్యా
రవీంద్ర జడేజా
అక్షర్ పటేల్
జస్ప్రీత్ బుమ్రా
మహ్మద్ సిరాజ్
అర్ష్దీప్ సింగ్

**టీమిండియా:** రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యస్సావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా. రిజర్వ్ ప్లేయర్లు: శుభమన్ గిల్, అవేష్ ఖాన్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్

# క్రీడలు

## టీమ్ ఇండియాకు డేంజర్‌గా మారనున్న ఐదుగురు



తొమ్మిదో ఎడిషన్ థ్రిల్‌ను ఆస్వాదిస్తున్నారు. ఈసారి టైటిల్‌ను కైవసం చేసుకునే రేసులో 20 జట్లు పాల్గొంటుండగా చిన్న జట్లు కూడా పెద్ద జట్లకు గట్టి పోటీనిస్తున్నాయి. జూన్ 6న జరిగిన టోర్నమెంట్‌లో 11వ మ్యాచ్‌లో అమెరికా సూపర్ ఓవర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి సూపర్-8 దశకు చేరుకోవడంలో తన వాదనను బలపర్చుకుంది. అభిమానులు టీ20 ప్రపంచ కప్ 2024) తొమ్మిదో ఎడిషన్ థ్రిల్‌ను ఆస్వాదిస్తున్నారు. ఈసారి టైటిల్‌ను కైవసం చేసుకునే రేసులో 20 జట్లు పాల్గొంటుండగా చిన్న జట్లు కూడా పెద్ద జట్లకు గట్టి పోటీనిస్తున్నాయి. జూన్ 6న జరిగిన టోర్నమెంట్‌లో 11వ మ్యాచ్‌లో అమెరికా సూపర్ ఓవర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి సూపర్-8 దశకు చేరుకోవడంలో తన వాదనను బలపర్చుకుందిభారత జట్టు గ్రూప్ దశలో %ఖూాా%తో మ్యాచ్ ఆడవలసి ఉంది. ఆతిథ్య జట్టు ప్రదర్శన తీరు చూస్తుంటే, మెన్ ఇన్ బ్లూ కూడా ఆ జట్టును తేలికగా తీసుకోకూడదని చెప్పడం తప్పేం కాదు. అయితే, టీమిండియాకు ప్రమాదకరంగా మారగల ఐదుగురు అమెరికా ఆటగాళ్లను ఓసారి చూద్దాం..

**5. అలీ ఖాన్:** అలీఖాన్ జట్టులోని ప్రముఖ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. టోర్నీలో ఇప్పటివరకు అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, అతను 20 ఫార్మాట్‌లో అనుభవజ్ఞుడైన ఆటగాళ్లలో ఒకడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో తన అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి అలీ ఖాన్ ఎలాంటి రాయిని వదిలిపెట్టడు.

**4. నోస్టుష్ కెంజిగే:** పాకిస్తాన్‌పై విజయాన్ని నమోదు చేయడంలో నోస్టుష్ కెంజిగే ముఖ్యమైన పాత్ర పోషించాడు. అతను తన 4 ఓవర్ల స్పెల్‌లో 30 పరుగులిచ్చి 3 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా పాకిస్తాన్ పెద్ద స్కోర్ చేయలేకపోయింది. ఈ బౌలర్‌కు టీమిండియా కూడా దూరంగా ఉండాల్సి వస్తుంది.

**3. సౌరభ్ నేత్రవాల్కర్:** భారత సంతతికి చెందిన రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ సౌరభ్ నేత్రవాల్కర్ పాకిస్థాన్‌పై ఎలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడో అందరికీ తెలిసిందే. నేత్రవాల్కర్ ఆరంభంలో వికెట్లు పడగొట్టాడు. సూపర్ ఓవర్‌లో 18 పరుగులను విజయవంతంగా కాపాడుకున్నాడు. ఇప్పుడు భారత్‌పై కూడా రాణించడమే అతని ప్రయత్నం.

**2. మోనాక్ పటేల్:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో స్కోరును సమం చేయడంలో అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్ కీలక పాత్ర పోషించాడు. అతను 38 బంతుల్లో 50 పరుగులు చేశాడు. మోనాంక్ భారత్‌పై కూడా బ్యాట్‌తో అద్భుతాలు చేయాలనుకుంటున్నాడు.

**1. ఆరోన్ జోన్స్:** ఈ జాబితాలో మొదటి పేరు ఆరోన్ జోన్స్, టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ కూడా. అతను 196 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో రెండు మ్యాచ్‌లలో 130 పరుగులు చేశాడు. యూఎస్ఏపై విజయం సాధించాలంటే టీమ్ ఇండియా ముందుగా జోన్స్ వికెట్ తీయాల్సి ఉంటుంది.

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం


**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్య్రం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్య్ర పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ



కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

ˇంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్ని, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



‘భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది’ అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

‘ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చొనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం’
(‘ఉరితాడు’ ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ˆౌ%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

‘చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది’
(‘చాలా ఒకట్లుండేవి’ ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ˆౌ% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

# దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కలను నెరవేర్చిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ









**సత్యమేవ జయతే -హైదరాబాద్** దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కలను నెరవేర్చిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

గారిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మాదిగ , మాదిగ ఉపకులాల సంఘాల నాయకులు. వారితో తన సంతోషాన్ని పంచుకున్న మంత్రి..

వర్గీకరణలో అనుసరించిన శాస్త్రీయ పద్ధతులను, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను మాదిగ సోదరులకు వివరించిన మంత్రి దామోదర.ఏపీలోనూ వర్గీకరణకు సహకరించాలని, తమకు మార్గనిర్దేశిగా నిలవాలని కోరిన ఆ రాష్ట్ర నాయకులు.తప్పకుండా అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి

మంత్రి స్పీచ్ పాయింట్స్:

అందరికీ శుభాభినందనలు. సమిష్టి కృషితోనే వర్గీకరణ కల నెరవేరుతోంది.

2 వేల సంవత్సరాలుగా కుల వివక్ష, సమాజంలో మనం ఎదుర్కొన్న సమస్యలు మనకే తెలుసు.

మన తాతలు, తండ్రులు, మనం, మన పిల్లలూ అసమానతలను, అవమానాలను అనుభవిస్తూనే ఉన్నారు.

సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం నాటి నుంచి వరకూ పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.

మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ల ఫలితంగా కొంత వరకైనా షెడ్యూల్డ్ కులాల ప్రజలు లబ్ధి పొందారు.

ఇందులోనూ అన్ని వర్గాలకు సమానమైన వాటా దక్కడం లేదు.

రిజర్వ్‌డ్ కులాల్లో అసమానతలు పెరుగుతున్నాయని దశాబ్దాల క్రితమే గుర్తించారు.

రాజ్యాంగం కల్పించిన 15 శాతం రిజర్వేషన్లను సమానంగా ఎవరి వాటా వారికి ఇచ్చి, సమాన హక్కులను కల్పించాలని ఉద్యమాలు మొదలయ్యాయి.

మాదిగలు కోరుతున్న వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి మద్దతు ఇచ్చింది.

2005లోనే వైఎస్ఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసింది.

ఆ తీర్మానం ఆధారంగా నాటి యూపీఏ ప్రభుత్వం జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించింది.

2006 నుంచి, 2024 వరకూ కోర్టు కేసుల వల్ల వర్గీకరణ ఆగిపోయింది.

2023లో అధికారంలోకి వచ్చిన వెంటనే సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా వాదించేందుకు సీనియర్ మోస్ట్ అడ్వకేట్‌ను సీఎం రేవంత్ రెడ్డిగారు నియమించారు.

మేధావులు, నాయకులను తీసుకుని పలుమార్లు ఢిల్లీకి వెళ్లి వర్గీకరణ కేసు విచారణను పరిశీలించి, అవసరమైన సూచనలు చేస్తూ వచ్చాం.

గతేడాది ఆగస్ట్ ఫస్టున కోర్టు తీర్పు వచ్చిన అరగంటలోనే అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలంగా సీఎం గారితో ప్రకటన చేయించుకున్నాం.

సీఎం గారు మనకు అండగా నిలిచారు. తీర్పు వచ్చిన 4 నెలల్లో వర్గీకరణ పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు.

సుప్రీంకోర్టు తీర్పునకు అనుకూలంగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వర్గీకరణ జరిగేలా కేబినెట్ సబ్ కమిటీ వేసుకున్నాం. ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ నియమించుకున్నాం.

శాస్త్రీయ పద్ధతుల్లో కమిషన్ అధ్యయనం చేసి రిపోర్ట్ ఇచ్చింది.

ఇబ్బందులు రాకుండా మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసుకుంటున్నాం.

ఏ కులాలను ఏ గ్రూపులో వేయాలో, ఎంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలో నేనో, సీఎంగారో నిర్ణయించలేదు.

శాస్త్రీయంగా అధ్యయనం చేసి, %వఎజూఱతీఱష్మిశ్రీ ఝ్ఝు% ఆధారంగా జ్యుడీషియల్ కమిషన్ నిర్ణయం తీతీసుకున్నది.

రాజకీయాలకు తావులేదు. మాలలు, మాదిగలు, ఇతర అన్ని కులాలకూ న్యాయం చేసేలా కమిషన్ నిర్ణయం తీసుకున్నది.

ఇన్నాళ్లు చేసిన పోరాట ఫలితాలు పొందే సమయం వచ్చింది.

ఇంకా సమస్యలు సృష్టించి, వర్గీకరణ ఫలాలు అందకుండా చేసుకోవద్దు.

వర్గీకరణతో మనకు మేలు జరుగుతుంది. కానీ, కేవలం వర్గీకరణతోనే మొత్తం మన జీవితాలు మారిపోవు.మన ఆలోచన విధానంలో మార్పు వస్తేనే మన పిల్లలు బాగుపడుతారు.

ఎవరో చెబితే మనం ఓట్లు వేయడం కాదు, మనమే ఇంకొకరికి చెప్పి ఓట్లు చేయించే స్థితికి ఎదగాలి.

అలా ఎదిగినప్పుడే సమాజంలో మన హక్కులు మనకు దక్కుతాయి. మనం గౌరవింపబడుతాం.

విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలి.

మన పద్ధతులు, అలవాట్లు సంస్కారవంతంగా ఉండాలి. ఆత్మగౌరవంతో బతకాలి. మన ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి. మనం డిగ్నిఫైడ్‌గా ఉండాలి.

డప్పులు మన తాతలు, ముత్తాతలు కొట్టిర్రు.. ఇంకా అవ్వి కొట్టే దగ్గరే మన తరాలు ఆగిపోవద్దు.

సమాజం మనల్ని గౌరవించే వృత్తులు చేపట్టాలె. పెద్ద పెద్ద చదువులు చదవాలె. మంచి ఉద్యోగాలు చేయాలె. నలుగురికి ఉద్యోగాలు ఇచ్చే వ్యాపారాలు చేయాలే.

అన్నింటికంటే మించి ఆత్మగౌరవంతో బతకాలె.

మనందేంట్లోనూ తక్కువ కాదు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలె.

ఆలోచన విధానం మారకపోతే ఇంకో వంద ఏండ్లైనా మనకు వివక్ష, వెనుకబాటుతనం తప్పదు.

మాదిగ సంఘాల నాయకుడు స్వామి, ఇతర నాయకుల స్పీచ్ పాయింట్స్

ఈరోజు తెలంగాణ స్వరాష్ట్రంలో ఉన్నామంటే కారణం దామోదర రాజనర్సింహ గారే, తెలంగాణ ఆవశ్యకతను సోనియాగాంధీకి, కాంగ్రెస్ జాతీయ నాయకులకు వివరించి, వారిని మెప్పించారు.

ఎస్సీ సబ్ ప్లాన్‌కు ఆద్యుడు దామోదర గారే..

చాలా మంది మాటలు మాత్రమే చెప్తారు. కానీ, పని చేయరు.

దామోదర్ అన్న మాటలు తక్కువ చెప్పి, పనుకు ఎక్కువ చేస్తడు. ఆయన చేసిన పనులు కూడా చెప్పుకోడు.

నాడు సబ్ ప్లాన్ అయినా, తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధిష్టానాన్ని ఒప్పించడమైనా, నేడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ అయినా ఆయన సైలెంట్‌గా పని చేసుకుంటూ పోయారే తప్పితే, ప్రచారం కోరుకోలేదు.

అలాంటి గొప్ప వ్యక్తిని దూషించే స్వార్థపరులకు తప్పకుండా మాదిగలు బుద్ధి చెబుతారు.

ఆయనను విమర్శించడమంటే జాతికి ద్రోహం చేయడమే.

వర్గీకరణ విజయాన్ని ప్రతి ఇళ్లు సెలబ్రేట్ చేసుకోవాలె.

ప్రతి ఊర్లో సంబురాలు జరపాలె.





## భారత మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి

సత్యమేవ జయతే -హైదరాబాద్ భారత మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' జాకీర్ హుస్సేన్ గారి జయంతి సందర్భగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశంలో విద్యా రంగం అభివృద్ధికి గొప్ప కృషి చేసిన విద్యావేత్తగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారు ఎన్నో సేవలు అందించారని ముఖ్యమంత్రి గారు కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, ఎంపీలు డాక్టర్ మల్లు రవి గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, కుందూరు రఘువీర్ గారు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.